

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

08 పేజీలు | గురువారం 02 నవంబర్ 2023



మద్దతు ధరకు కొనుగోలు

- కలెక్టర్ పి ప్రావీణ్య

వివరాలు 2లో..



మావోయిస్టులపై ప్రత్యేక నిఘా

- గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్

వివరాలు 2లో..

కాళేశ్వరం ప్రాజెక్టుకు తూట్లు



- మొన్న మేడిగడ్డ.. నేడు అన్నారం..
- వరుసగా బహిర్గతమైన లోపాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు బీఆర్ఎస్‌కు అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుపై నిర్మాణం తొలి దశ నుండి అవినీతి ఆరోపణలున్నాయి. ఆరోపణలను సర్కార్ భేఖాతర్ చేసింది. మొన్న మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తాజాగా అన్నారం సరస్వతి బ్యారేజీకి బుంగపడడంతో ప్రాజెక్టు డిజైన్, నిర్మాణంలో లోపాలున్నాయని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. తొలిదశలో ప్రాజెక్టును ఇంజనీరింగ్ అద్భుతమని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని ఊదరగొట్టిన సర్కార్ తాజా లోపాలపై పెదవి విప్పకపోవడం సందేహాలకు తావిచ్చింది. రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు ఆదుకుంటుందని ఊదరగొట్టిన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, వరుస వైఫల్యాలు బహిర్గతమవుతుండడంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడడానికి జంకుతున్నారు. ఇంజనీరింగ్‌లోనే అద్భుతమని కొనియాడిన కాళేశ్వరం ప్రాజెక్టు వరుస వైఫల్యాలపై రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరముంది.

ఉమ్మడి వరంగల్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును 240 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీని 16.17 టిఎంసిలు, అన్నారం సరస్వతి బ్యారేజిని 10.87 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎక్కువ నీటి సామర్థ్యం కలిగిన రెండు బ్యారేజీలు ఇవే. మంగళవారం అన్నారం సరస్వతి బ్యారేజీకి బుంగపడడంతో బ్యారేజీలోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీలో వున్న నీటిని దిగువకు అధికారులు విడుదల చేస్తున్నట్లు తెలిసింది. అక్టోబర్ 22న మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీకి సంబంధించి 19, 21 పిల్లర్లు పెద్ద శబ్దంతో కుంగిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఈ సంఘటన మరిచిపోకముందే తాజాగా సరస్వతి బ్యారేజీకి బుంగ పడడం గమనార్హం. నీటిపారుదల శాఖ ఇఎన్‌సిలను సైతం పక్కన పెట్టి సీఎం కేసీఆర్ సర్వం తానై రీడిజైనింగ్ పేరిట

మిగతా 2లో...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలలోని, చింతలపల్లి, పోట్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ నేత, ఎమ్మెల్యే ధనసరి సీతక్క విచ్చేసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని

మిగతా 2లో...



నేడు అంబటిపెళ్ళికి రాహుల్ గాంధీ రాక



నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నేడు గురువారం ఉదయం భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపెళ్లి గ్రామానికి వస్తున్నట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాట్లను

మిగతా 2లో...



అక్కున చేర్చుకోండి.. మీ రుణం తీర్చుకుంటా



- ప్రతి గుమ్మం తడుతూ పల్లా ప్రచారం

నవతెలంగాణ-జనగామ

అక్కున చేర్చుకొని ఆదరించి గెలిపించండి... మీ రుణం తీర్చుకుంటానంటూ బి ఆర్ ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి గడపగడపన తిరుగుతూ ప్రచార నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాకేంద్రంలోని 2,3,4,13,16,19 వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఆయా వార్డుల్లో నడుచుకుంటూ ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తమను ఆశీర్వదించి గెలిపిస్తే అభివద్ధి చేసి చూపిస్తానని చెబుతూ ప్రజల ఆశీర్వాదాలు పొందుతూ ముందుకు నడిచారు. కాలనీ వాసుల నుంచి

మిగతా 2లో...

ఉద్యమకారులకు అండగా.. దాస్యం

- ఉద్యమ నాయకున్ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- పశ్చిమ నియోజకవర్గ ప్రచార నిర్వహణ కమిటీ ఇన్‌చార్జి యాదవరెడ్డి

నవతెలంగాణ - హన్మకొండ

ఉద్యమకారులకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి పిలుపునిచ్చారు. 2001 నుండి ఇప్పటివరకు బీఆర్ఎస్‌లో పనిచేసిన ఉద్యమకారులు బుధవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా

మిగతా 2లో...

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం నవంబర్ 02, 2023 www.navatelangana.com

అక్కున చేర్చుకోండి.. మీ రుణం తీర్చుకుంటా..

మొదటి పేజీ తరువాయి...

అపూర్వమైన స్పందన లభించింది. జనమంతా మంగళహారతులతో నీరాజనాలు పలికారు. జై కేసీఆర్, జై పల్లా జయహో బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఇంటికెళ్లి తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ అందించిన పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పల్లా బజ్జీలు వేస్తూ వ్యాపారులు, కార్యకర్తలను ఉత్తేజపరిచారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్ ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే అభివద్ధి జోరందుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణకు భరోసా అని పేర్కొన్నారు. సిద్దిపేట తరహాలో జనగామ ప్రాంతాన్ని మరింత అభివద్ధి చేసి చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మరింత సుందరీకరిం చేందుకు కషి చేస్తానన్నారు. కేవలం టిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివద్ధి సాధ్యమవుతుందని, ఇతర పార్టీలతో సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో మరోమారు బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రచార రథాలను ప్రారంభించిన పల్లా..

జనగామ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచార రథాలను సిద్ధం చేయించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం పూజలు నిర్వహించి ప్రచార రథాలను నియోజకవర్గ నేతలతో కలిసి ప్రారంభించారు. ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించి గెలుపే లక్ష్యంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు అనిత, పగిడిపాటి సుధా, నాయకులు గజ్జల నర్సిరెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం పాల్గొన్నారు.

మావోయిస్టులపై ప్రత్యేక నిఘా...

గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించి, ఎన్నికలను అవాంతరాలు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించాలని గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటిపిపి గెస్ట్ హౌజ్ లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు, శ్రీ కిరణ్ ఖరే, గౌస్ ఆలం తో పాటు ఇరు జిల్లాల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ములుగు జిల్లాలో నెలకొన్న పరిస్థితి గురించి ఎస్పీలు కిరణ్ ఖరే, గౌస్ ఆలం అదనపు డీజీ, ఐజీలకు వివరించారు. అనంతరం అదనపు డిజి శ్రీ విజయ్ కుమార్ మాట్లాడుతూ మావోయిస్టులపై నిరంతరం నిఘా పెట్టి, సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమాచార మార్పిడి చేసుకోవాలని అన్నారు, తద్వారా మావోయిస్టులు హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయవచ్చని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగేలా చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించాలని, పోలీసులతో నిరంతర తనిఖీ చేపట్టాలన్నారు. అలాగే మావోయిస్ట్ టార్గెట్లకు రక్షణ కల్పించాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేసి పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. నామినేషన్ నుంచి మొదలు పోలింగ్ అయ్యేవరకు ఎక్కడ ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా విధులు ఉండాలని, కేంద్ర పారామిలిటరీ దళాలను ఉపయోగించి పటిష్ఠ భద్రత చేపట్టాలని అదనపు డీపీఅన్నారు. ఎస్ఐబీ ఐజీ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టుల కదలికలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు శ్రీ కిరణ్ ఖరే, గౌస్ ఆలం, ములుగు, భూపాలపల్లి ఓఎస్డీ అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఎస్ఐబి ఓఎస్డి దయానంద్‌రెడ్డి, డీఎస్పీలు, రాములు, రామ్ మోహన్ రెడ్డి, రవీందర్, సంపత్ రావు, ఇరు జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రజల మేనిఫెస్టోగా రూపుదిద్దుకుంది : శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే అభివృద్ధిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజల మేనిఫెస్టోగా రూపుదిద్దుకుందని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ సమావేశం శ్రీధర్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఆరు గ్యారంటీలు డిక్లరేషన్‌లతోపాటు సంఘటిత,అసంఘటిత కార్మికుల, నిరుద్యోగుల, జర్నలిస్టుల, మహిళ సంక్షేమం, బెల్టుషాపుల రద్దు తదితర సమస్యలను మ్యానిఫెస్టో సమగ్రంగా త్వరలో ప్రజల ముందుకు రానున్నట్లు ప్రకటించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు తూట్లు..

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభించిన ప్రాజెక్టులలో కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి. నాడు ప్రాజెక్టుల రీడిజైనింగ్‌పై విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. అయినా విపక్షాల మాటలను భేఖాతర్ చేసిన సీఎం కేసీఆర్ తన పని తాను చేసుకుపోయాడు. పర్యవసానంగా నేడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ, అన్నారం సరస్వతి బ్యారేజీల నిర్మాణ పనులు నాసిరకంగా జరిగాయని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ప్రాజెక్టులో బహిర్గతమవుతున్న వరుస వైఫల్యాలపై సీఎం కేసీఆర్ నేటికీ పెదవి విప్పకపోవడం గమనార్హం.

నాడు లక్ష్మీ బ్యారేజీకి..

మహదేవ్‌పూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ 19, 20 పిల్లర్ల మధ్య పెద్ద శబ్దంతో కుంగిపోవడంతో ప్రాజెక్టు నిర్మాణ లోపాలపై తారాస్థాయిలో చర్చ ప్రారంభమైంది. అక్టోబర్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాసిరకపు పనులు, అవినీతిని తెరపైకి తీసుకొచ్చాయి. ఈ విషయంలో విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు దీనిపై పెదవి విప్పడం లేదు. ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు డొల్లతనం బహిర్గతం కావడంతో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనకు గురవుతున్నారు. పార్టీ నాయకత్వం సైతం కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎవరూ మాట్లాడవద్దని హుకుం జారీ చేసినట్లు ప్రచారం జరుగుతుంది.

తాజాగా సరస్వతి బ్యారేజికి బుంగ

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సరస్వతి బ్యారేజికి తాజాగా బుంగపడింది. మహదేవ్‌పూర్ మండలం అన్నారం గ్రామంలో నిర్మించిన సరస్వతి బ్యారేజీకి బుంగపడడంతో బ్యారేజీలో వున్న సుమారు 5.71 టిఎంసిల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బుంగను తాత్కాలికంగా మరమ్మతుల్లో భాగంగా పడవలలో ఇసుక బస్తాలు తీసుకువెళ్లి బుంగను మరమ్మతు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

లోపాలపై పెదవి విప్పని సీఎం, మంత్రులు

కాళేశ్వరం ఇంజనీరింగ్‌లో అద్భుతమని ఊదరగొట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రాజెక్టులో లోపాలు ఒక్కొక్కటి బహిర్గతమవుతున్నా పెదవి విప్పకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమని, గొప్ప టూరిజం స్పాట్ అని చూసి తనివితీరాల్సిందేనని ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు బస్సుల్లో వెళ్లి నాడు కాళేశ్వరం ప్రాజెక్టును తిలకించారు. తాజా వరుస వైఫల్యాల నేపథ్యంలో చూడడానికి వెళ్తున్న విపక్ష ప్రజాప్రతినిధులను, నేతలను రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు అడ్డుకోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా ఈ ప్రాజెక్టు వరుస వైఫల్యాలు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా పరిణమించాయి.

ఉద్యమకారులకు అండగా... దాస్యం

మొదటి పేజీ తరువాయి...

సమావేశాన్ని నిర్వహించారు. మర్రి యాదవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారులకు అండగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఉన్నారని, ఉద్యమ నాయకున్ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అనేక సమస్యలను తీర్చిన గొప్ప నాయకుడు, బీసీ బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వినయ భాస్కర్ అన్నారు. ఈ పది సంవత్సరాలలో గణనీయమైన అభివద్ధి జరిగిందని, అభివద్ధి పై అవాకులు, చెవాకులు మాట్లాడే కాంగ్రెస్, బీజేపీ నాయకులు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రూ.5వేల కోట్లతో అనేక అభివద్ధి పనులు జరిగాయని, భద్రకాళి బండ్, కాళోజీ కళాక్షేత్రం, అనేక జంక్షన్ల అభివద్ధి, అనేక నాలాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్,టీడీపీ హయాంలో అంత అభివద్ధి జరగలేదని అన్నారు. ఎన్నికల అప్పుడు మాత్రమే మాట్లాడే ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ కోసం పోట్లాడడం తప్ప, వారికి సరైన మెజారిటీ కూడా రాదన్నారు. ఉద్యమ సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులు అందరిని ఆర్థికంగా ఆదుకున్న వ్యక్తి దాస్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉద్యమకారులందరూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి కేసిఆర్‌కు గిఫ్ట్ ఇయ్యాలని అన్నారు. రాష్ట్ర సాధనలో హనుమకొండకు ప్రత్యేక స్థానం ఉందని, ఉద్యమంలో పాల్గొని పని చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో భాగస్వాములు కానటువంటి కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీ పైన, కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పై అవాకులు, చెవాకులు మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు విని ఓటు వేసి మోసపోతే మనమే గోసపడతామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. దాస్యంను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయిముద్దీన్, కాజా సిరాజుద్దీన్, సర్జాజీ రవీందర్ రావు,శోభన్ బాబు,జన్ను జాకార్య, రమేష్, దయానంద్, వేల్పుల జాన్ వెస్లీ,సిరిమల్ల సదానందం, దశరథం,లలిత, మహేందర్, శ్రీనివాస్, అఫ్జల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



మద్దతు ధరకు కొనుగోలు

కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. నిబంధనలకు కట్టుబడి రైతుల నుంచి పత్తి ఉత్పత్తులను కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు అసౌకర్యం కలగకుండా పత్తిని కొనుగోలు చేయాలని మార్కెటింగ్, సీసీఐ అధికారులకు సూచించారు. నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రంకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్, సీసీఐ వరంగల్ దవే, అసిస్టెంట్ మేనేజర్ సచిన్ షిండే, ఇ. మల్లేశం, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్కెటింగ్ శాఖ, వరంగల్ అజ్మీర రాజు, ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్ శాఖ, పి. ప్రసాద్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి, వరంగల్ గారు, బి.వి.రాహుల్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, గ్రేడ్-2 కార్యదర్శులు యం.డి.బియాబాని, శ్రీరామోజు రాము, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. కరోనాకాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందించానని, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని అన్నారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను పట్టించు కోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతు మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోల విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్య మంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య, దళితులకు 3ఎకరాల భూమి ఇస్తా అని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ



ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫీ, ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు వివిధ పార్టీల నుండి 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

నేడు అంబటిపెల్లికి 'రాహుల్ గాంధీ' రాక

మొదటి పేజీ తరువాయి...

కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంబంధిత ఏర్పాట్లు బుధవారం పరిశీలించారు. ఆయన వెంట, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రాజబాబు, మండల అధ్యక్షులు ఎండి అక్బర్‌ఖాన్, ఎంపీపీ రాణిబాయి, జెడ్పిటీసీ గుడాల అరుణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విలాస్‌రావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు నమోదు : షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తా మని వరంగల్ తూర్పురిటర్నింగ్ అధికారి, జిడబ్లుఎంసి కమిష నర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం ఆయన మాట్లాడు తూ ఓటర్లు నిష్ప క్షపాతంగా, స్వచ్ఛందంగా, ప్రశాంత వాతా వరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్నిచర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఓటర్ల కు మద్యం, డబ్బు, తదితర ప్రలోభాలకు గురిచేసిన వారిపై, ఎంసీసీ ఉల్లంఘనలకు ఎన్ని కల సంఘం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్న ట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వర్గంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా పోటీ చేయనున్న అభ్యర్థిని ఎంసిసిను ఉల్లంఘించి, కొండా సురేఖ డబ్బులు పంచుతూ సోషల్ మీడియా (వాట్సఅప్)లో వీడియో వైరల్ అయిన నేపథ్యంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో కేసు బుక్ నమోదు జరిగిందని తెలిపారు.అదేవిధంగా వరంగల్ తూర్పు నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సతీమణి ఎంసీసీను ఉల్లంఘించి ఓటర్లకు డబ్బులు పంచుతూ ట్విట్టర్‌లో ఫొటో వైరల్ అయినందున వారిపై కూడా మట్టెవాడ పోలిస్‌స్టేషన్ కేసు నమోదు చేసినట్లు ఆర్ఓ పేర్కొన్నారు.



అభివృద్ధి ప్రభంజనాన్ని ఎన్నికల్లో చూపెట్టాలి

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి ప్రభంజనాన్ని కార్యకర్తలు ఎన్నికల బరిలో చూపెట్టాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని ఊకల్, బీల్ నాయక్ తండా, బాలాజీ తండా, మహబూబ్‌నగర్, గణేష్‌కుంటతండా, రాగన్నగూడెం, సన్నూర్, వెంకటేశ్వర పల్లి, జయరాం తండ, బాలునాయక్ తండా, దరియాతండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చేపడుతున్న పరిపాలనను ప్రజల దృష్టికి తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. గ్రామాలను, తండాలను అభివద్ధి పదంలో నడిపించడం జరిగిందని తెలిపారు. చేపట్టిన ప్రతి ఒక్కఅభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి అన్నారు. రాజకీయం అంటే వ్యాపారం కాదని అది ఒక పవిత్రమైన సేవ అని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని నేడు గురువారం ఉదయం ఏడు గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న క్రమంలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ అయిలయ్య చెప్పారు. నెక్కొండ మండలంలోని 11కేవీ లైన్ లో లైన్ కింద చెట్లు కొమ్మలు తొలిగించే పనులు చెపట్టడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసుతున్నట్లు తెలిపారు. నెక్కొండ పట్టణ విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఈవీఎం పంపిణీ కేంద్రాలను సిద్ధం చేయాలి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





నవతెలంగాణ-వరంగల్

ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ పంపిణీ సెంటర్లలో ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా అన్ని వసతులతో సిద్ధం చేయాల ని వ రంగల్ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వరంగల్, హన్మకొండ జిల్లాల డీఈవోలు, కలెక్టర్లు, ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ ఆర్ఓలతో కలసి ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు, హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలకు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల పంపిణీ కేంద్రాలకు, పంపిణీ కేంద్రాల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్ వన్ వేగా పటిష్టంగా ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌ల లో ఎటువం టి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్‌వోలు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్స్, ప్రవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విధంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వీఐపీ పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీరు, మరుగుదొడ్లసౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్త కుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల ప్రాంతాల్లో భద్రత అత్యంతకట్టు దిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు.ఎన్నికల సామగ్రి గది,ఈవీఎం కమిషన్ హాల్, ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ సెల్ అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్, వీడియో వ్యూవింగ్ టీంసెల్‌ల సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ముందు చుట్టూ సీసీ కెమెరాలు ఉండాలన్నారు. అగ్నిమా పక యంత్రం అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ లు జీ డబ్లుఎం సీ కమిషనర్ షేక్ రిజవ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ,అదనపు కలెక్టర్ మహేందర్ జి, హనుమ కొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీసీపీ వీందర్, అర్డిఓలు రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీవోలు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రిసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధ వారం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్‌కళాశాలలో వ ర్ధన్నపేట నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం యంత్రాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలకు సంబంధించి అందజేసిన కరదీపిక పు స్తకాలను క్షుణ్ణంగా చదువుకోవాలని వారికి సూచించారు. పోలింగ్ రోజు ఉదయం 6గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. మాక్‌పోలింగ్‌లో తప్పనిసరిగా 50 ఓట్లు పోలయ్యేలా చూడాలన్నారు. మాక్ పో లింగ్ తర్వాత వీవీప్యాట్‌లలోని స్లిప్స్‌లను తీసివేసి సీల్ చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున వీవీప్యాట్ లలో ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారులకు సంప్రదించాలని అన్నారు.

పిఓ డైరీ తప్ప నిసరిగా రాయాలని సూచించారు. పివోలు, ఏపీఓలు సమన్వ యంతో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచే యాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎన్నికల సిబ్బం దికి మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధులు, ఎన్నికల ప్రవర్త నా నియమావళిపై శిక్షణనిచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి బాలకృష్ణ, వర్ధన్నపేట్ మున్సిపల్ కమిషనర్ ఇసంపల్లి జోనా, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి చేరవేస్తూ బిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలో బలంగా మారుస్తున్న కార్యకర్తలు పార్టికి పట్టుకొమ్మలాంటివారని ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మారావుపేట గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరాయి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పార్టీ ధ్యేయంగా చేసుకొని ప్రజలకు సేవ చేయడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో అలుపెరగకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతిఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటూ, వారిని కాపాడుకుంటానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలనసాగించిన సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, వెన్నుపూర్ణచందర్, మేకల కుమారస్వామి, మేడి సమ్మయ్య, వెన్ను సమ్మయ్య, కత్తుల వెంకటేశ్వరరావు, సౌరపు నవీన్, పోతరాజు కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు చిత్రపటానికి నేతల పాలాభిషేకం



నవతెలంగాణ-వరంగల్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలు నుండి మంగళవారం విడుదలైన సందర్భంగా టిడిపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆర్షణపల్లి విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ కూడలిలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ కుట్రపూరితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని జైల్లో పెట్టించి ఇబ్బందుల గురి చేశారని అన్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

గండి పూడ్చివేత పనులు ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారు మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండిపడగా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అధికారులు గండి పూడ్చివేత పనులను ప్రారంభించారు. కొప్పుల సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండిపడిన విషయాన్ని ఎమ్మెల్యే గండ్రకు తెలపగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ఈఈ వెంకటేశ్వర్లు, డిఈగిరి, ఏఈ అమృత్ లు కాల్వకు పడిన గండి ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. బుధవారం ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ గండి పూడ్చివేత మరమ్మతు పనులు చేపట్టారు. కాలువ గండి పుడ్చివేత పనులు చేపట్టడంతో సర్పంచ్‌లు, ఎంపిటిసి, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, వార్డు సభ్యులు, రైతులు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎన్నికల నియమావళి పాటించాలి : డీఆర్వో

నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళి పాటించాలని డీఆర్వో గణేష్ అన్నారు. బుధవారం డి ఆర్ వో కార్యాలయంలో లోకల్ కేబుల్స్, ఎఫ్ఎం ఛానల్ ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు వివరించాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో మీడియా సెంటర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు అయన తెలిపా రు. ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన అప్‌డేట్ ఈ మీడియా సెల్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు.మీడియా సంస్థలు, లోకల్ కేబుల్, ఎఫ్ఎంలో ప్రసారం అయ్యే కార్యక్రమాలును తప్పకుండా ఎంసీఎంసి కమిటీ ద్వారా మీడియా సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతే ప్రసారం చేయాలి అని స్పష్టం చేసారు. ప్రసారం చేసే ముందు కమిటీ క్షుణ్ణంగా పరిశీలన చేయాలి అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే పోస్టల పై కూడ ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ఎంసిఎంసి కమిటీ, సోషల్ మీడియా సెల్ ప్రతీ రోజు సమావేశం నిర్వహించాలని, రిపోర్ట్ లను ఉన్నత అధికారులుకు పరదర్శకంగా పంపాలన్నారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి కమిటీ సభ్యులు లక్ష్మణ్ కుమార్, కష్ణ రెడ్డి, శ్రీధర్, భూపాల్, ఎన్ఐసి అధికారి విజయ్‌కుమార్, అరుణ, శ్రీధర్, లోకల్ కేబుల్ ఎంఎస్‌వో,ఎఫ్ ఎమ్ ఛానెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

100 రోజుల్లోనే గ్యారెంటీ పథకాల అమలు



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అధికారం చేపట్టిన 100 రోజుల్లోపే అమలు చేస్తామని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ అట్ల రజిత రాజేందర్, నాయకులు సిద్ధూరి తిరుపతిరావు, గడ్డం రాజు, గజ్జెల రఘు, మాదారపు రవీందర్రావు, లింగంపల్లి దేవేందర్, పొన్నం రవీందర్ లతోపాటు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా జి ఎస్ ఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక వి ధానాల అవలంబిస్తున్న అధికార పార్టీకి చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, డిటి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణరావు, నర్సింగరావు, పరమేశ్వర్, సుమన్ పాల్గొన్నారు.

నియంతృత్వ పోకడలకు పోతే ఊరుకునేది లేదు

ధర్మసాగర్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంతత్వ పోకడలకు పోతే ఊరుకునేది లేదని జెడ్పిటిసి పిట్టల శ్రీలత హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ మునిగేల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్దికాలంలో రాష్ట్రాన్ని శాంతియుత వాతావరణంలో కొన సాగించారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేదాలాల్ మొహమ్మద్, బొడ్డు ప్రభుదాస్, ఎంపీటీసీలు రోండి రాజు యాదవ్, కోలిపాక వనమాల,బొడ్డు శోభ సోమయ్య, బొడ్డు కుమార్, ఎర్రబెలి శరత్ చంద్ర ప్రసాద్, కోలిపాక రజిత రమేష్, చాడ కుమార్, బొడ్డు వాసు,రాజు గారిరఘు, బేర మధుకర్, విజయేందర్, శ్రీనివాస్ రెడ్డి, అడిగొప్పుల ప్రవీణ్, నాయకులు చిలుక విన్ను, గుండె తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-కమలాపూర్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ హుజురాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని బత్తువానిపల్లి, గోపాలపూర్, శనిగరం, మాదన్నపేట, గునిపర్తి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు, అవ్వలకు బాపులకు దండం పెట్టి మీ కడుపుల తలకాయ పెట్టి మరీ అడుగుతున్న ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి అభివద్ధి చేసి చూపిస్తానని కౌశిక్‌రెడ్డి ప్రజలను వేడుకున్నారు. నన్ను గెలిపించిన వెంటనే శనిగరాన్ని మండలంగా చేస్తానని హామీ ఇచ్చారు. కమలాపూర్ మండలంలోని కొన్ని గ్రామాలకు కాలేశ్వరం నీళ్ల అందడం లేదని తాను శక్తివంచన లేకుండా కృషిచేసి ఈ గ్రామాల్లోని ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి,కమలాపూర్ ఎంపీపీ రాణి శ్రీకాంత్



,జడ్పీటీసీ కళ్యాణి లక్ష్మణ్ ,సింగిల్ విండో చెర్మైన్ సంపత్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, గోపాల్పూర్ సర్పంచ్ గోపాల్ రావు, ఉప సర్పంచ్ రమేష్, సత్యం, సర్పంచ్ రవళి రంజిత్ రెడ్డి, మాజీ సర్పంచులు చెరుకు రాజయ్య, మొగులయ్య, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి పెద్ద మొత్తంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు నివాస్ కార్యాలయంలో మండలంలోని మలక్పేట గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్,



బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరడంతో వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి చేరుతున్న వారిని అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు .అదేవిధంగా మండలంలోని వెంకటపురం గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు పార్టీలు చేరడంతో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండలాల నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి



నవతెలంగాణ-హనుమకొండ

దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని డిసెంబర్ 4వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లాలోని కెవిపిఎస్, డిహెచ్‌బిఎస్, డిబిఎఫ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా సంఘాల నాయకులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యంగా స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజాసంఘాలు సామాజిక సంఘాలు ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్దఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగి పోయాయన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వాలు దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు మతోన్మాదులకు కొమ్ముగాస్తున్నాయని అన్నారు.

భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడడం లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు ఒత్తిడికి తలకి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమో షన్లలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులు కల్పించడం లేదన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూము లన్ని కేంద్రీకరించి లాక్కున్నారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వల్ల ఉపాధి పనికి నిధులు తగ్గించి పనిని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసిందని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదని అన్నారు. కులాంతర వివాహాలు చేస్తున్న వారికి నడిరోడ్డు మీద పెత్తందారులు నరికి చంపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. అంటరానితనం కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు.

జస్టిస్ పున్నే కమిషన్ సిఫార్సును మంత్రి కోనేరంగారావు కమిటీ భూసిపార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం వెనకాడ వేస్తుందని అన్నారు దళితుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి వాటిని పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే సంతకాల సేకరణ చేయడం జరిగింది. మంద సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శులు కనకం కావ్యశ్రీ, గడ్డం అశోక్, బొట్ల సారంగం జేమ్స్ రాజ్. డిహెచ్‌పీఎస్ నాయకులు శనిగరపు రాజ్ కుమార్, కే రవి. డీబీఎఫ్ నాయకులు జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, సుంచు నరేష్, కొమ్ముల కరుణాకర్, రాధా, సుగుణ, సరోజన, వసంత, సరూప, రామా, జాతు రాధా తదితరులు పాల్గొన్నారు.



నోటుకు ఓటు వేయద్దు : ఏసీపీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా నిజాయితీపరులు కే ఓటు వేయాలని అప్పుడే మీకు సేవ చేస్తారని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో సీఐ రవిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని రాజకీయ సమావేశంలో కిషోర్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని పార్టీల నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా ఓట్లు వేసేలా చూడాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని.. ధనస్వామ్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీల నాయకులపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీసులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని పరకాల ఏసీపి కోరారు. దాడులు దౌర్జన్యాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అఖిలపక్ష నేతలకు హెచ్చరించారు. ఇప్పటికే రౌడీ షీటర్లను బైండో వరులు చేశామని అన్నారు. ఆత్మకూరు మండలంలోని సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించామని ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అన్నిపార్టీల నాయకులు నిజాయితీగా ఓటర్లకు చెయ్యబోయే పనులు చెప్పి స్వచ్ఛందంగా ఓట్లను అడగాలన్నారు.

ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని పరకాల ఏసీపి కోరారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్, బీజేపీల మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ఇ ర్సడ్ల సదానందం, ఎస్సైలు ప్రసాద్, రాకేష్ రెడ్డి, ఎం పీటీసీ బయ్యా రమరాజు, జిల్లా ప్రోటోకాల్ కన్వీనర్ శ్ర వణ్ కుమార్,బొమ్మగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం నవంబర్ 02, 2023

సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం ఈదులపూసపల్లి రహదారిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి పరిశీలించిన అనంతరం ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను రిసెప్షన్ కేంద్రాలలో కౌంటర్ల ఏర్పాట్లను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. జిల్లాలోని డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాల సంబంధించి పోలింగ్ సామాగ్రినీ పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి స్వీకరణలో పాల్గొనే 2వేల అధికారులు, సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని ప్రణాళికబద్ధంగా చేపట్టే ఈ కార్యక్రమాలను మ్యాపు ద్వారా రూపొందించి మార్కింగ్ ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అలివేలు, తాసిల్దార్ భగవాన్ రెడ్డి, అరుణ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, పోలీస్ అధికారులు ఉన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు చేసిన అభివృ ద్ధిని చూసి, ఆలోచనతో ప్రజలు ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈ దురు ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నాయకులు కలియ తిరుగుతూ ఎర్రబెల్లికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అ నంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీ లు రోజుకొక అసత్య ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ ల బ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలని, మన ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని, ఎర్ర బెల్లిని ఎన్నుకుని మన గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని పున రుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి యా దగిరి రావు, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల ఉపా ధ్యక్షుడు బానోత్ వెంకన్న, శ్రీరాం సుదీర్, బొమ్మెరబోయిన రాజు, జ్ఞానేశ్వర చారి, పాకనాటి సునీల్ రెడ్డి, సర్పంచ్ చింతల భాస్కర్, నాయకులు ఈరెంటి శ్రీనివాస్, మల్లికార్జున చారి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు జాటోత్ కమలాకర్ నాయక్, యూత్ మండల అధ్యక్షుడు కాసాని హరీష్, కూతురు అనుదీప్, ఎర్రసాని రాంమూర్తి, పులిగిల్ల పూర్ణ చం దర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజీనామా

నవతెలంగాణ-బయ్యారం



మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి, రైతు బంధు సమితి మండల అ ద్యక్షుడు రేఖా ఉప్పల య్య, అతనితో పాటు ఇర్సులాపురం గ్రామ అధ్యక్షుడు సంకపల్లి యాకూబ్ రెడ్డి బుధవారం రాజీనా మా చేస్తున్నట్లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని, పార్టీకి చేసిన సేవలును గుర్తించి తనకు రైతు బంధు సమితి అద్యక్షుడుగా పదవి కట్ట బెట్టడంతో, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆర్ధికంగా నష్ట పోయినప్పటికి మండల పార్టి గుర్తించడం లేదని ఆరోపించాడు. 2022 సంవత్సరంలో ఇల్లందు ఎమేల్యే హరిప్రియ ఉక్కుదీక్ష మం డలంలో పెద్ద ఎత్తున కార్యక్రమానికి మండల అద్యక్షుడు తాత గణేష్ డబ్బు లు లేవని చెప్పినా వినకుండా, తన బార్య పై ఉన్న బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టి రెండు లక్షలు ఖర్చు నాతో పెట్టించడం జరిగిందని వాపోయారు. మండల అధ్యక్షుడు వట్టెద్దు పోకడలతో కిందిస్తాయి క్యాడర్‌ను, మండల ముఖ్య నాయకులకు సమాచారం ఇవ్వకుండా గతంలో అనేక కార్యక్రమాలు చేశారని, అందుకు మనస్తాపంతో విసుగుచెంది రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తదుపరి నిర్ణయాన్ని వెళ్లడిస్తానని ప్రకటించారు. ఈ సమావేశంలో వీర య్య, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృత్యువాత

నవతెలంగాణ-నెల్లికుదురు



బర్రె విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండలంలోని మదనతూర్థి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ఏర్పుల వెంకన్న మాట్లాడుతూ నాకు ఉండబడినటువంటి బర్రె మేత కోసం వెళ్ళిందని మేత మేసుకుంటూ వెళ్తున్న క్రమంలో మదనతూర్తి గ్రామంలోని మొండి వాగు ప్రాంతంలో మేతమేసుకుంటూ వెళ్తున్న క్రమంలో విద్యుత్తు తీగలు తగల డంతో అక్కడికక్కడే నా బర్రె మృతి చెందిందని దాని విలువ సుమారు 60 వెయ్యిలు ఉంటుందని అన్నారు. జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి నాకు నష్టపరిహారం ఇప్పించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు.

నాలాంటి ప్రజాసేవాకులు రాష్ట్రంలోనే లేరు...

- 30 రోజులు నాకోసం...5 ఐదేళ్లు మీకోసం..
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

నవతెలంగాణ-మరిపెడ



ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న నాలాంటిసేవకుడు రాష్ట్రంలోనే లేరని, 30 రోజులు నాకోసం పనిచేయండి ఐదేళ్లు మీకోసం పనిచేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. బుధవారం చిన్న గూడూరు, మరిపెడ, మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక నవీన్ రావ్ గెస్ట్ హౌస్‌లో మండల పార్టీ అధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి ఎవరని వారిని ప్రశ్నించారు..? అంతేకాదు డోర్నకల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేక తర్జనభర్జన పడుతున్నారని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఆలస్యమే బిఆర్ఎస్ విజయనికి నాందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, యువ నాయకులు డిఎస్ రవిచంద్ర, జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, కుడితి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజ వాచ్ శారద రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాణిక్యం, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, చిన్న గూడూర్, మరిపెడ మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేదల నేస్తం కాంగ్రెస్ హస్తం

నవతెలంగాణ-గంగారం

ములుగు నియోజకవర్గంలో గంగారం మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కోమట్లగూడెం గ్రామ పార్టీ ము ఖ్య నాయకుడు గోగ్గల భద్రయ్య సమక్షంలో మేడ లక్ష్మన్ రావు,పిడబోయన హరికృష్ణ, పూనెం శ్రీకాంత్, సిద్దబోయిన విష్ణు,జోగ రాజు, ముడిగ సందీప్, మేడ పాపారావును జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో గంగారం కోత్తగూడ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుకరబోయిన మెగిలి, గంగారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని బాలాజీపేట గ్రామపంచాయతీలో 4 వార్డు సభ్యు లు, 400 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో అన్ని కులాల కు సమానత్వం లేదని, కుల వివక్షతను చూపుతున్నటువంటి బీఆర్ఎస్ పార్టీకి చర్మ గీతం పాడాలని, ఇల్లందులో నిరంకుషత్వంగా పరిపాలన చేస్తున్నటువంటి ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడ పేదలకు న్యాయం చేయలేనటువంటి అసమర్ధ పాలన వీటన్నింటినీ విసుగు చెందినటువంటి మేమందరం కూడా ఇల్లందు మాజీ శాసనసభ్యులు కోరం కనకన్న నేతత్వంలో కాంగ్రెస్‌లో చేరడం జరిగిం దని తెలిపారు. ఇక పై ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరేంత వరకు అలుపెరుగని ప్రచారంతో గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని మేమందరం కూడా మండల ప్రజల అందరితో పాటు కలిసికట్టుగా పార్టీని ముందు కు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు భారీగా రాజీనామాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సుమారు 100మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు రాజీనామా లేఖను ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితకు అందజేసినట్లు మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య మాజీ సర్పంచ్‌లు వెంకటరెడ్డి పట్నం శెట్టి నాగరాజు బుధవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశామని ఆ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చిన వ్యక్తి గెలుపు కోసం రెండుసార్లు అంటే సుమారు పది సంవత్సరాలు కృషి చేస్తామని, కానీ కష్టపడ్డ వారికి ఫలితం లేకుండా కనీసం గుర్తింపు లేకుండా ఎమ్మెల్యే ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం పట్ల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు, మాపై నింద ఆరోపణలు చేసినందుకు అంతే కాకుండా కొంతమంది పై కొన్ని కేసు కూడా పెట్టడంతో మా మనోభావాలు దెబ్బతిని మానసికంగా ఎంతో ఇబ్బందులకు కుళ్ళిపోయామన్నారు. అందుకోసం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు త్వరలో సుమారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 500 మంది పైగా జిల్లా కేంద్రానికి బయలుదేరి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నాడు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జనగామ
గురువారం నవంబర్ 02, 2023

ఎన్నికలు ముగిసేంత రెవెన్యూ సిబ్బంది సెలవులు పెట్టొద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ శాసన సభ ఎన్నికలు-2023 ముగిసేంత వరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది సాధారణ సెలవులు పెట్టొద్దని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఎన్నికల విభాగం సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సిబ్బంది సాధారణ సెలవులు పెట్టకూడదన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల విభాగం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆ సమీక్షా సమావేశంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో గోదాముల్లో ఈవీఎంలను భద్రపరిచిన ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ఏనుగుతుల గ్రామంలో టీఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ఆర్తి విజయ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొన్నాల సోమన్న, మున్నూరు కాపు సంఘం కార్యదర్శి ఎడ్ల నాగరాజుతో పాటు మరికొంత మంది పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు యాకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలికట్ట వెంకన్న, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్లెంలో చేరికలు...

లింగాలఘనపురం : మండల పరిధిలో కళ్లెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 40 మంది మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలపై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర పైన నమ్మకంతో పార్టీలో చేరినందుకు మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, మూర్తి, దిలీప్ రెడ్డి, మల్లేశం, అనిల్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కు ఒక ఆయుధం అని సాదిక్ ఫౌండేషన్ ఛైర్మన్, హై కోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటు ముచ్చట్లు, ఏలుకో.. మేలుకో... కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాదిక్ ఫౌండేషన్ ఛైర్మన్, హై కోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ మాట్లాడుతూ నవంబర్ 30 నజరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని, తాము వేసే ఓటు తమ గ్రామాన్ని, తమ బిడ్డల భవిష్యత్తు నిర్ణయిస్తుంది కాబట్టి ఓటు అడిగే ప్రతి వ్యక్తిని ఏ రాజకీయ పార్టీని తాము గెలిస్తే తమ బాగు కొరకు ఏమిచేస్తారని ప్రశ్నించాలన్నారు. డబ్బు మద్యం ద్వారా ఓటును పొందాలని చూస్తున్నారని ఎవరైనా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సాదిక్ ఫౌండేషన్ సిబ్బంది సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బంగారు భవిష్యత్తు : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

రాబోయే తరాల బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి ఎనలేని కృషి చేస్తూనే ఉందని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని ఆ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామ పొలిమేరలో బోనాలతో కార్యకర్తలు, మహిళలు ఎదుర్కొని స్వాగతం పలికారు. గ్రామ ప్రారంభంలోనే ఉన్న దుర్గమ్మ గుడి వద్ద కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మొదటగా అనుచరులతో కలిసి పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తరుగుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. భూ కబ్జాకోరులకు ఓట్లు వేసి పిల్లల భవిష్యత్తును అంధకారం చేసుకోవదన్నారు. గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వంద మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ జెండాలు కప్పి ఆహ్వానించారు.



రాష్ట్రం ఇచ్చిందే కాంగ్రెస్...

కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఆ పార్టీ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాను కబ్జాకోరు అని అధికార పార్టీశాసన సభ్యులుముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారన్నారు. సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అక్కడి నుండి ప్రచారయాత్ర పెద్దరాంచర్ల గ్రామానికి తరలివెళ్ళింది.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఎంపిటిసి మెరుగు బాలరాజ్ గౌడ్, సలేంద్ర మహేశ్వర శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగరావు, బడికె కృష్ణ స్వామి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల,యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా మండలాధ్యక్షురాలు కాముని జయ, దాసరి క్రాంతి, మీడియా ఇంచార్జి పిట్టల సతీష్ పాల్గొన్నారు.

పెద్దరాంచర్లలో కార్యాలయం ప్రారంభం

జనగామ మండలంలోని పెద్దరాంచర్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని ఆ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఆయన జనగామ మండలంలో చేపట్టిన ప్రచార యాత్ర ముందుగా పెంబర్తి గ్రామంలో ప్రారంభమైంది. ఎల్లంల, సిద్దెంకి గ్రామాల మీదుగా పెద్దరాంచర్ల గ్రామానికి ప్రచార రథం చేరుకుంది. గ్రామస్తులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున బోనాలు, బతుకమ్మలతో, కళా బృందాలతో స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి గ్రామ మధ్యలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని కొమ్మూరి ప్రారంభించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కార్యాలయంలోనే సమావేశమయ్యారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, అందుకోసమే జనగామలో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నానని కార్యకర్తలు వివరించారు. ఆరు గ్యారెంటీ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హత్యా రాజకీయాలను తిప్పికొట్టాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ హత్యా రాజకీయాలను తిప్పికొట్టాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎంపి కొత్త ప్రభాకరరెడ్డిపై కత్తి దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న హత్యారాజకీయాలను ఖండిస్తున్నామన్నారు. దేశానికే తలమానికంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ముందువరుసలో ఉంటే జీర్ణించుకోలేక ఈలాంటి దుశ్చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూర్ల శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, చేపూరి వినోద్, గట్టు రమేష్, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, రాజు, పట్టణ అధ్యక్షుడు మునిగెల రాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ చల్లా చందర్ రెడ్డి, గుర్రం ఫాతి కుమార్, నీల గట్టయ్య, బూర్ల శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ మండలంలో...

మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, గ్రంథాలయ చైర్మన్ ఎడవెళ్లి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సూరంపల్లి దౌలతాబాద్‌లో ప్రచారంలో దుబ్బాక అభ్యర్థి ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 1991లో కూడా ఇలాంటి రాజకీయ కుట్రకు కాంగ్రెస్ తెరలేపిందని, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని దించేసి మరోముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డిని సీఎం పదవిలో కూర్చో బెట్టిన సంగతి గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల మేలు కోసం పనిచేస్తూ పోతుంటే కాంగ్రెస్ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడం సిగ్గుచేటన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ ప్రజలు కారు గుర్తు, కేసీఆర్ నాయకత్వానికే పట్టం కడతారని అన్నారు. అనంతరం డిటి విమలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ ఎంపిపి జగన్మోహన్ రెడ్డి, ఇల్లందుల సుదర్శన్, బొమ్మిశెట్టి బాలరాజు, సర్పంచ్ ఉడ్డేమారి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, జనగాం యాదగిరి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





స్టేషన్‌లో ఎగిరేది గులాబీ జెండాయే

- కడియం గెలుపు ఖాయం
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేష్‌యాదవ్

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గంలో ఈసారి కచ్చితంగా గులాబీ జెండా రెపరెపలాడుతుందని, అభ్యర్థి కడియం శ్రీహరి విజయం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా, జెడ్పిటిసి బొల్లం మణికంఠ అజయ్ ధీమావ్యక్తం చేశారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని,కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి ముచ్చటగా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని వారు తెలిపారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి పై దాడి వెనుక కాంగ్రెస్, బీజేపీ కుట్ర ఉందని వారి ఆరోపించారు. రైతు బంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం జరిగిందని రైతులకు కష్టాలు తెలుసుకొని రైతు బీమా పథకం సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. గురువారం శుక్రవారం కడియం శ్రీహరి పర్యటన ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ రమాదేవి, దుబ్బాక హరీష్ గౌడ్, నాగరాజు, గైని శ్రీనివాస్ పాల్గొన్నారు.

తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు వినతి

నవతెలంగాణ-జనగామ

తండాల్లో గిరిజన లంబాడీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డిని, టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కలిసి 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన లంబాడీల సమగ్ర అభివృద్ధి కోసం డిక్లరేషన్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మైదాన ప్రాంత ఐటిడిఏ, గిరిజన స్టడీ సర్కిల్ తండా డెవలప్మెంట్ బోర్డ్, బంజారా భవన్ నిర్మించాలని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు తాము అందజేసిన గిరిజన డిక్లరేషన్ గిరిజన లంబాడీల జీవిత స్థితిగతులపై అవగాహన కలిగేలా ఉందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్ భూక్యా రాజు, అనిల్ చౌహాన్, ధరావత్ రమేష్, బిక్షపతి, బానోతు విజయ్, అశోక్, ప్రశాంత్, సుమన్, వినోద్, విజయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం నవంబర్ 02, 2023

కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- స్టేట్ టీచర్స్ యూనియన్ డిమాండ్



నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎస్టీయు (స్టేట్ టీచర్స్ యూనియన్) ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం వాజేడు మండలంలోని ధర్మవరం, వాజేడు నాగారం, చీకుపల్లి, కేజీబీవీ పాఠశాలలో సంఘ సభ్యత్వం కోసం సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీఓ317తో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులు ఈ మండలంలో ఉన్నారని, వెంటనే 317 జీవో రద్దుపర్చాలని అన్నారు. వారిని స్థానిక జిల్లాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లును విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య,వాజేడు మండల అధ్యక్ష కార్యదర్శులు చిచ్చడి గోవర్ధన్,పూసం నాగేశ్వరరావు వెంకటాపురం మండల అధ్యక్షులు రామారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతోంది : అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతోందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని మచ్చాపురం గ్రామం నుండి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పది కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారికి కండువా కప్పి అశోక్ ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తధ్యమని అన్నారు. ములుగు నియోజకవర్గంలో సీతక్క గెలుపును కూడా ఎవరు ఆపలేరని అన్నారు. రిమోట్ పాత్ర పోషించే వాళ్ల అసెంబ్లీకి అవసరమా ప్రజలు ఆలోచించాలని అన్నారు. కీ రోలు పోషిస్తూ ప్రజా సమస్యలపై స్వతహాగా మాట్లాడే పవరున్న ఎమ్మెల్యేగా సీతక్క గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలను ప్రసంగించి పరిష్కరించే శక్తి సామర్థ్యాలు సీతక్కకు ఉన్నాయని అసెంబ్లీకి ప్రజలు పంపించాలని కోరారు. ములుగు జిల్లా అభివృద్ధి సీతక్కతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని, ములుగు జిల్లా అంతటా కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. కష్ట సమయాల్లో రాని బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సమయంలో ఓట్లు దండుకోవడానికి డబ్బు సంచులు పట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రజలందరూ అధికార పార్టీ నేతలను అభివృద్ధిపై ప్రశ్నించాలన్నారు. ఎన్నికల్లో సీతక్క ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ మండల కార్యదర్శి గంగుల సాంబయ్య, బీఆర్ఎస్ నాయకులు ముడతనపల్లి నరేష్, బీఆర్ఎస్ వార్డు సభ్యులు ముడతనపల్లి మహేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంకణాల శంకరయ్య, కుమ్మరికుంట్ల ఓదెలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని

నవతెలంగాణ-కాటారం

సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో పార్టీ మండల అధ్యక్షులు తోట జనార్దన్ ఆధ్వర్యంలో పుట్ట మధు భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మద్దులపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారంలో భాగంగా రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ శ్రీహర్షిని మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎక్కడ వెయ్యికి మించి పింఛన్ ఇవ్వడంలేదని, అధికారం కోసం దొంగ హామీలు ఇస్తున్నారని పేర్కొన్నారు. 6 గ్యారంటీలు గ్యారెంటీలు అని చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పట్టణాల్లో ఉండే నాయకులు కావాలా ప్రజల మధ్యలో ఉండే నాయకుడు కావాలా నిర్ణయం తీసుకోవాలన్నారు. మంథని అభ్యర్థి పుట్ట మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు, రైతు బంధు అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, రత్న సౌజన్య రెడ్డి, శకుంతల, శ్రావణ్, బంధం లక్ష్మణ్, రాజేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం : లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో భవనిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సర్వర్ పాషా తో పాటు సుమారు 100 మంది కార్మికులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరగా లక్ష్మీ నరసింహారావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. అన్ని కులాల వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరికీ న్యాయం చేసిందన్నారు. ఏ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన ఈ పథకాలు రద్దు చేస్తారని మళ్లీ ప్రజల పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆలోచించి చాలామంది ప్రజలు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ లోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ చైర్మన్ మూడు జిల్లాల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి కాకులమర్రి ప్రదీప్ తాడూరి రఘు కాకులమర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ చేరిక

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో ఇంచర్ల మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శానబోయిన అశోక్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఎమ్మెల్యే సీతక్క ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముస్సిపెల్లి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ములుగు బీఆర్ఎస్ నాయకులకు ఆత్మగౌరవం ఉందా ? : భాస్కర్

నవతెలంగాణ- ములుగు



ములుగు బిఆర్ఎస్ నాయకులకు ఆత్మ గౌరవం ఉందా, ప్రాంతీయేతరుల మోచేతి నీళ్లు తాగుతారా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, సాంబారి సమ్మారావ్, మెట్టు శ్రీనివాస్ ఎవరని, వారికి ములుగు ప్రజలకు సంబంధం ఏంటని అన్నారు. లక్ష్మణ్ బాబు, సతీష్ రెడ్డి ఇన్ని రోజులు ఎక్కడికి పోయారని అన్నారు. ములుగు ప్రజలని ఆదుకున్నారా అన్నారు. వారి సొంత ఊర్లో వార్డు మెంబర్‌ని కూడా గెలిపించుకునే సత్తా లేని మీకు సీతక్క ను విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చి లీడర్లను కొనడం సీతక్క చరిత్రలోనే లేదని, ఆమె ప్రజల మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎల్లావుల అశోక్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంధ్రత్ జయాకర్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి అనిల్, పట్టణ కార్యదర్శి కోగిల రాంబాబు, సుభాష్ చంద్రబోస్, వాకర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కొనుపుల సంపత్, దాదా రాంబాబు, పోల్ రవి తదితరులు పాల్గొన్నారు.



ఓటమి భయంతోనే... : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ఆరోపణలు చేస్తూ విషం చిమ్ముతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్త కత్తితో దాడిచేసినట్లు అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అక్కడి ప్రస్తుత ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరిన వ్యక్తి దాడిచేస్తే కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం దుర్మార్గపు చర్యన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని అసత్యపు వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ విజయాన్ని అపలేరన్నారు. ఆ ఘటనకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఉపసర్పంచ్ చెంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు,వార్డు మెంబర్లు బండి స్వామి,కుంట సది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తి కాపాడుకునే బాధ్యత అందరిది : భద్రాచలం డిపో మేనేజర్

నవతెలంగాణ-వెంకటాపురం

ఆర్టీసీ ఆస్తి ప్రజల ఆస్తి దానిని కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాచలం ఆర్టీసీ డెపోమేనేజర్ వి రామారావు తెలిపారు. బుధవారం సిబ్బందితో కలిసి వెంకటాపురం బస్టాండ్ సమీపంలోని స్టాల్సను పరిశీలించారు. కొన్ని నెలలుగా ఆర్టీసీ కి చెల్లించాల్సిన అద్దెలు ఆలస్యంగా ఎందుకు వస్తున్నాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ నిర్మాణం కోసం 1988లో వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద 2.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసామని తెలిపారు. అందులో అప్పటి దేవస్థానానికి చెందిన ఛైర్మన్,అధికారుల సంతకాలతో కూడిన దస్త్రాలు తమవద్ద ఉన్నాయన్నారు. కొంత భాగంలో బస్టాండ్ నిర్మించి ముందర వెనుక ఖాళీ స్థలం ఉంచామని అన్నారు. బస్టాండ్ ముందు స్థలంలో షాపుల ఏర్పాటు కోసం పేపర్ ప్రకటన ద్వారా టెండర్లు పిలిచి 24 దుకాణాల ఏర్పాటుకు స్థలం కేటాయించినట్టు తెలిపారు. గతంలో బస్టాండ్ వెనక ఉన్న స్థలం తనదే అంటూ ఓ వ్యక్తి ఆ స్థలం ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తే పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. మూడు నెలలుగా ఈ స్థలం తనదే అంటూ బస్టాండ్ స్థలంలో దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులను ఓ ప్రయివేటు వ్యక్తి బెదిరింపులకు గురిచేస్తున్నాడని విచారణలో తేలిందన్నారు. ఆర్టీసీ టెండరు ద్వారా దుకాణాల నిర్వహణకు స్థలం దక్కించుకున్న వారు సక్రమంగా అద్దె చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అద్దె చెల్లించని వారి స్థలాన్ని టెర్మినేట్ నోటీసులు అందిస్తామన్నారు. దాంతో వారి అగ్రిమెంట్ రద్దు చేసి తిరిగి అస్థలనికి టెండరు ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమావేశం లో ఖమ్మం డిపో పి.ఓ రామ్మోహన్‌రావు, ఏఓ బాలస్వామి, రీజినల్ ఇన్‌స్పెక్టర్ దామోదర్‌రెడ్డి, భద్రాచలం స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరిగి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ- ములుగు

మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు కూరెల్లి రామాచారి, రామాంజపూర్ వార్డ్ మెంబర్లు అనిల్ మళ్ళీ (బీఆర్ఎస్) సొంతగూటికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ వెంటే ఉంటారన్నారు. బడే నాగజ్యోతికి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నియోజకవర్గ మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్, మాడుగుల రమేష్, చంటి భద్రయ్య, మండల శ్రీధర్ రెడ్డి, అబ్బు గోపాల్ రెడ్డి, రజనీకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా పవన్



నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామానికి చెందిన మోత్కూరి పవన్‌ను బుధవారం బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా నియమించినట్లు బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువ జన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి నియామక పత్రాన్ని అందించి. పవన్‌ను సన్మానించారు. గ్రామాల్లో యువతను ఏకం చేయాలని కోరారు. జీఎంఆర్ ట్రస్టు ద్వారా యువతకు కారు డ్రైవింగ్ శిక్షణ, లైసెన్స్ ఇప్పిస్తూ, నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రభుత్వ అభివృద్ధిని వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ పోల్సాని లక్ష్మీనరసింహారావు, కౌన్సిలర్ గండ్ర హరీష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ రెండవ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్ శివాలయం టెంపుల్ చైర్మన్ అయిత రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి.కనకరాజు ప్రధాన కార్యదర్శి దొగ్గేల సుధాకర్, మాజీ సొసైటీ చైర్మన్ పిన్నింటి మాధవరావు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే సీతక్క
- మల్లంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయం ప్రారంభం
- 200 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ- ములుగు



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి.. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మల్లంపల్లి నూతన మండల కేంద్రంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క హాజరై పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీల నుండి వచ్చిన 200 మంది యువ కులకు, మహిళలకు, నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని అన్నారు. ఎన్నికల వలే అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసగించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికా రులు సిబ్బంది అత్యవసర సేవ విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ... 13 రకాల అత్యవసర సేవలు రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. పోలింగ్‌కు పది రోజుల ముందు ఫామ్ 12 ద్వారా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే పోలింగ్ అధికారి ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. విధులలో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నేడు(గురువారం) కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మహిళా సదస్సుకు హాజరవుతున్నారని, అనంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. బుధవారం రాత్రి సంబంధిత ఏర్పాట్లు పరిశీలించి ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని సెక్యూరిటీ సమస్య ఉన్నందున ముందస్తు పర్మిషన్ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మేడి గడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీ సుందిల్ల బ్యారేజీ నిర్మాణాల్లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, దీనికి బాధ్యత ముఖ్యమంత్రి వహించాలని కోరారు. కేంద్ర బృందం వచ్చి పరిశీలించి పోయినప్పటికీ ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్సీ పోచంపల్లి

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భూపాల్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మందికి పైగా బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా వెన్నుదన్నుగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచాయని. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సస్యశ్యామలంగా మారిందని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ గెలుపును ఆపలేరని అన్నారు. అందరు ఒకతాటిపైకి వచ్చి బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపునకు కృషిః చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీపీ సుధీర్ యాదవ్, వైస్ ఎంపీపీ ఊర విష్ణువర్ధన్ రెడ్డి, భూపాల్ నగర్ ఉప సర్పంచ్ రాజిరెడ్డి కోమురారెడ్డి, పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చెక్ పోస్టు వద్ద తనిఖీ

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ గౌస్ ఆలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి దృష్ట్యా పకడ్బందీగా ప్రతి వాహనం తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. ఎవరైనా నగదు తరలిస్తే సంబంధిత రసీదులు, ఏ అవసరం కోసం తీసుకెళ్తున్నారో తెలపాలన్నారు. ఓటర్లను ప్రలోభాపెట్టేందుకు నగదు,మద్యం తరలిస్తే వాటిని సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ కుట్రలు : బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు



ఓటమి భయంతోనే కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని బీఆర్ఎస్ తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని, ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట, లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, లక్ష్మీపురం, గంపోనిపల్లి గ్రామాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి బుధవారం ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమెకు మహిళలు మంగళహారతులు, బతుక మ్మలతో ఆహ్వానం పలికి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ పచ్చటి తెలంగాణలో నెత్తుటి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొడదాం అన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. 75 ఏళ్లలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడం చేతగాని బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగకు వచ్చే గంగిరెద్దుల వలె ఎన్నికల అప్పుడు ఇళ్ల ముందుకు వచ్చి చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రతిపక్షా లు వారంటీ లేని గ్యారెంటీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. అనంతరం లక్ష్మీపేట గ్రామంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబార్ సంబరాలు తో కలిసి పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి సాంబారి సమ్మారావు, మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, జెడ్పీటీసి గై రుద్రమదేవి అశోక్, మాజీ మండల అధ్యక్షులు అర్జీ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేష్, సీనియర్ నాయకులు మల్క రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు అబ్బు గోపాల్‌రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, నల్లగుంట సర్పంచ్ సుచరిత శ్రీధర్ రెడ్డి మండల కో ఆప్షన్ జహీర్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రభాకర్ రెడ్డి రెండుసార్లు ఎంపీగా,మూడవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు దాడి చేసినట్లు ఆరోపించారు. దాడి చేసిన,చేయించిన వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించాలి : గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-టేకుమట్ల



రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని సుబ్బక్క పల్లి, సోమనపల్లి, అంకుషాపూర్, రాఘవపూర్, గర్మిళ్లపల్లి, కలికోటపల్లి, బోయిన్ పల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్ వి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా దీవెన యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా పదవి ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ రావడం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు సంక్షేమ పథకాలతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు మొదలైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా తల్లికి కాంగ్రెస్ పార్టీని గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి భూపాలపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా, మండల, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి రూపిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్



నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రూపిరెడ్డిపల్లి సర్పంచ్ బండారి కవితా దేవేందర్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రూపిరెడ్డిపల్లి సర్పంచ్ బండారి కవితా దేవేందర్‌తోపాటు ఉపసర్పంచ్ మద్ది భాగ్యలక్ష్మి శంకర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీఎస్ఆర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను గ్రామాల్లో కార్యకర్తలు ప్రతి గడపగడపకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ గెలుపు కొరకు గ్రామంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాత రాజు సాంబమూర్తి, నాగపురి మొగిలి, కిరణ్ పటేల్ గండి తిరుపతి, బోయిని వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన 80 మంది మహిళలు, యువకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ సెక్రెటరీ ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవల్లి మమతా నాగరాజు, మాజీ సర్పంచ్ అశోక్, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆరుగ్యారెంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదే వపూర్ మండలం రాపల్లికోట, కిష్టరావుపేట, బొమ్మ పూర్, అంబటిపల్లి గ్రామాలలో ప్రజలకు తెలం గాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నాయకులు అన్నారు. అనంతరం రాపల్లికోట, కిష్టరావుపేటబొమ్మపూర్ కాళే శ్వరం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ- శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బందెల సత్తమ్మ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటిపల్లి సర్పంచ్ విలాస్ రావు, కాళేశ్వరం ఎంపీటీసీ మమతా నాగరాజు, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్‌యూ మండల అధ్యక్షులు రంజిత్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి కాట్రేవుల నవీన్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రుద్రారం, తాడిచెర్ల, నాచారం,కిషన్ రావుపల్లి, కొండంపేట గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్హర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాణి, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, బొబ్బిలి రాజు, బండి స్వామి, బండి సుధాకర్, చిగురు సదయ్య, రాహుల్, కన్నూరి రవి, ఓర్రె రాజైలు, గాజు రమా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మల్లూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి సేవలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సేవలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ సతీమణి జడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న పాల్గొన్నారు. బుధవారం ఆలయానికి వచ్చిన స్వప్నకు అర్చకులు రాజశేఖరాశర్మ, రాఘావాచార్యులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి వారి పేరు మీదుగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, శేషవస్త్రాలను బహుకరించి ఆలయ విశిష్టతను, స్థలపురాణాన్ని వివరించారు. అనంతరం ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ ముకుందం స్వప్నకు లక్ష్మీ నరసింహస్వామి చిత్ర పటాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వరచంద్, పవన్ కుమారాచార్యులు పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

నవంబర్ 5న జరగబోయే మాదిగల యుద్ధమే మహాసభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస మాదిగ పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో ఐదవ తరగతి మాదిగల యుద్ధభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి రేణిగుంట్ల కొమురయ్య మాదిగ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రల తిరుపతి మాదిగ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగలు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల మాదిగ ఉపకులాల ఓట్లతో గద్దెనెక్కి మరోసారి మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేయాలని మరోసారి కుట్ర చేస్తున్నారు. తప్పుడు హామీలు ఇస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయాలని చూస్తున్నా బిజెపి టిఆర్ఎస్‌లను ఓడించాలి ఈనెల ఐదున జరగబోయే యుద్ధభేరి సభను మాదిగ మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బంజర్ల రవి గుర్రపు రాజమౌళి దాసరపు సాంబయ్య శనీగరపు మొగిలి ఆరపల్లి సారయ్య నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్.. నాయకుల సంబరాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో బుధవారం మండలంలో టిడిపి వర్గాలు సంతోషంతో టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ 53 రోజుల నిర్బంధం తర్వాత చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బేఇలు మంజూరు కావడం టిడిపి గెలుపుకు సంకేతమన్నారు. ప్రజలు గమనిస్తున్నారని టీడీపీకి పూర్వ వైభవం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ మాజీ కార్యదర్శి సూరవరపు వెంకటరామయ్య, వల్లభనేని శ్రీనివాసరావు, కందుల కట్టయ్య, సత్యనారాయణ, బ్రమ్మం, నాగచారీ, దుగ్యాల రమణ, వంశీ, చంద్రశేఖర్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమరం భీమ్ 83వ వర్ధంతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం కోమురంభీం 83వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ల్ జంగిల్ జమీన్ నినాదంతో పోరాటం కొనసాగించిన కోమురంభీంకు ఘనంగా నివాళులర్పించారు. కొమురంభీం సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుమార్, ఆదివాసి తుడుందెబ్బ మండల అధ్యక్షులు, కల్నేని రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శి బచ్చల ఏర్రయ్య, రంనేని సురేందర్, నయకపోడ్ సేవసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేష్, జిల్లా నాయకులు బెల్లంకొండ పోచన్న, కోట అశోక్ ఆదివాసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుర్సింగ బాపు, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగే కిరణ్, మాడే సత్యనారయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు.

వచ్చేది కేసీఆరే....అభివృద్ధి చేసేది పుట్టనే..









ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వం, మంథనిలో ఎమ్మెల్యేగా విజయం సాదించేది అభివద్ధి చేసేది పుట్ట మధే అని బిఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ప్రచారంలో భాగంగా మండలంలో చిన్నతూండ్ల, తాడిచెర్ల గ్రామాల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిపేస్టో ఇకటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతాయన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎవరూ చేయలేని సాహసం చేశారని, కరోనాతో చనిపోయిన వారికి దగ్గరుండి అంత్యక్రియలు చేసిన చరిత్ర పుట్టదన్నారు. మంథని గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీల ఆధ్వర్యంలోఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇద్దరు ఒక్కటై నాలుగు రోజులుగా నాయకులను కార్యకర్తలను కలుపుకుపోయి ప్రతి వీధికి ఉదయం సాయంత్రం కార్యకర్తలను వెంట వేసుకొని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గణపురం మండల కేంద్రంలో భారీగా లీడ్ ఇవ్వాలని కంకణం కట్టుకొని ప్రచారం కొనసాగిస్తున్నారు. వీరికి తోడుగా ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షులు పోతర్ల మల్లికార్జున్, అంపోజ్వాల రవీందర్ రెడ్డి వార్డు సభ్యులు మండల నాయకులను కలుపుకొని ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేసిన అభివద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మార్క కుమార్, వైనాల వెంకటేశ్వర్లు, బోయిని సాంబయ్య గాజర్ల చింటూ, తిక్క సంపత్ వడ్ల యాదగిరి, సింహాచలం, మాల నగేష్, మార్క సాయి, రాజా,సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొ న్నారు.

ఇంటింటికీ "కేసీఆర్ మ్యానిఫెస్టో"ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు సమన్వయంలో బుధవారంఇంటింటికీ కేసీఆర్ మ్యానిఫెస్టో, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కారు గుర్తు ప్రచారం జోరుగా హుషారుగా కొనసాగింది. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముస్లిం వాడల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది.బీఆర్ఎస్ పార్టీని అభినందిస్తూ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్‌కు దట్టీ కట్టి ముస్లిం ఓటర్లు సంప్రదాయబద్ధంగా దీవించారు. పుట్ట మధన్న లాంటి ఒక నాయకుడిని మంథని చరిత్ర లో చూడలేమని,పుట్ట మధన్న ను ఎమ్మెల్యే గా గెలిపించి అసెంబ్లీకి పంపించాల్సిన సమయం వచ్చిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వాళ్లు ప్రజలకు అందుబాటులో లేరని,మదన్న నే ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఈ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తయ్యేవనీ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. సేవ చేయాలనే ఆలోచన ఉన్న పుట్ట మధన్న లాంటి నాయకుడు మన ఎమ్మెల్యే ఐతే ప్రజల జీవితాలు బాగుపడుతాయని మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ,భరాస పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇంచార్జీ కేదారి గీత, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య,మండల యూత్ అధ్యక్షులు ఆలీం ఖాన్,భరాస టౌన్ ప్రసిడెంట్ కూరతోట రాకేష్,సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, అన్నారి ప్రభాకర్,తో పాటు పార్టీ శ్రేణులు, బాధ్యులు,నాయకులు,కార్యకర్తలు,పుట్ట మధన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గడపగడప తిరుగుతూ ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకట రమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలి పించి అసెంబ్లీకి పంపాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుప తిరెడ్డిలు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, సర్పంచ్ లు పొలాల సరోత్తమ్ రెడ్డి, అడగాని లతా రామారావు, నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, బిల్లకంటి ఉమేందర్‌రావు, ఎంపీటీసీలు సంగి రవి, ఆది సునీత రఘు, వజ్ర సారయ్య, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మండల నాయకులు తోట గట్టయ్య, బందెల నరేష్, కుమార్, సురేందర్ రెడ్డి లిం గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి



గడపగడపకు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ దూడపాక శంకర్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈనెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజమౌళి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, వాణిజ సెల్ మండల అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఓల్లాల సుదర్శన్, గణపురం మండల మహిళా అధ్యక్షురాలు వర్ధకుమారి, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు బల్బూరి సరస్వతి, గణపురం టౌన్ మహిళా అధ్యక్షురాలు వాణి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు ఎల్ల స్వామి, గణపురం మండల యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, వార్డ్ సభ్యులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల అభివృద్ధి: సర్పంచ్ రాజయ్యయాదవ్

నవతెలంగాణ-కాటారం

కాంగ్రెస్ గెలుపుతోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని జాదురావుపేట గ్రామ సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీధర్ బాబు అధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ రమేష్ హాజరయ్యారు. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య యాదవ్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన కేసీఆర్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలు విరక్తి చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, అన్ని సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్, గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం గౌడ్, ఫిరోజ్ గౌడ్, దుర్గం విజయ్, మహేష్, హనుమాల సంపత్, శశి కుమార్ యాదవ్, బొల్లంపల్లి శంకర్ గౌడ్, సంపత్, గోమాస మనోజ్, తిరుపతి, అరికిల్ల శ్రీనివాస్, తాటి రాజేష్ గౌడ్, సతీష్ చెప్పు ఒకసారి మంచిగా చెప్పు నాకు తదితరులు పాల్గొన్నారు.

ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుపొందాలి

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరుతూ బుధవారం మండల వడ్డెర సంఘం నాయకులు మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. వడ్డెర కుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఆధ్వర్యంలో కమలాపురం నుండి బయలుదేరిన వడ్డెర కులస్థులు మల్లూరు చేరుకుని మోకాళ్లపై మెట్ల మార్గంలో నడిచారు. అనంతరం అత్యధిక మెజారీటితో నాగజ్యోతి గెలవాలని క్షాంక్షిస్తూ ఆమె గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా వడ్డెర కుల సంఘం మండల నాయకుడు వెంకన్న మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకంజలో ఉన్న తమ సాంఘీక వర్గం అభివద్ధికి నోచుకోవాలంటే ములుగు నియోజకవర్గంలో బడే నాగజ్యోతి గెలిస్తేనే సాధ్యమవుతుందన్నారు. నాగజ్యోతి గెలుపు కోసం కఠినంగా శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల సంఘం నాయకులు బత్తుల వీరబాబు, తురక శీను, నర్రా



నాగరాజు, వల్లెపు సతీష్, నర అనిల్, మంజల కష్ణ,బత్తుల అంజి, నర్రా కన్నయ్య, నారా వెంకన్న, మంజల ప్రభాకర్,బత్తుల సాంబశివరావు,బత్తుల కష్ణ,బత్తుల నాగరాజు, వేముల లక్ష్మయ్య, వేముల సమ్మయ్య తదితరులు పాల్గొని బడే నాగజ్యోతి గారి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

తనిఖీ సిబ్బందికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సహకారం



నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథని నుంచి కాటారం వైపు ప్రచారానికి వెళ్తున్న మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వాహనాన్ని మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బంది ఆపడంతో ఎమ్మెల్యే తనిఖీ సిబ్బందికి సంపూర్ణంగా సహకరించి తన ఔదర్యాన్ని చాటుకున్నారు.



కాంగ్రెస్ పార్టీ పథకాల పై తాడ్వాయిలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తాడ్వాయి

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్రెం లచ్చు పటేల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ డైరెక్టర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో, మండల కేంద్రంలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ, ఆరు గ్యారెంటీ హామీలను, మరియు పథకాలపై విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. కాగా పడిగాపురం, ఎల్బాక గ్రామాలలో కూడా విస్తతంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ కార్డులు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారి రమేష్ సోషల్ మీడియా ఇన్చార్జి సాదు చక్రపాణి, ముఖాల బాలాజీ గంటసాయిరెడ్డి, అజయ్, శ్రీను, సూర్యం, సతీష్, గొప్ప ఉదయ్, తాటి మహేష్, సిద్దు, రేగ సాయిరాం, రాకేష్, రమాకాంత్, బంగారి సురేష్, పాండవుల సాయి, బంగారు అజయ్, బండారి లక్ష్మయ్య, గౌని మధు, జగన్, కారంగుల రాంబాబు, ఆకుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలోని గిరిజనేతరులు ఐక్యత ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల లింగయ్య పటేల్ పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సామాజిక న్యాయ వేదిక ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల లింగయ్య పటేల్ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా ను కాక తీయరాజు పాలించారని, ప్రజా సంక్షేమ కోసం రామప్ప, లక్నవరం, పాకాల, లోకం చెరువు గణప సముద్రం లాంటి జలాశయాలను ఏర్పాటు చేసి ప్రజలతో పాటు సమస్త జీవ రాశులు వన్య ప్రాణులు బ్రతుకెందుకు అవకాశం కల్పించారని అన్నారు. అటవీ సంపద అటవి ఉత్పత్తులు సేకరణ తో పేద ప్రజల కు ఉపాధి లభించి సుఖ సంతోషాలతో బ్రతుకే వారు ఓట్ల కోసం గోత్తి కో యలను తెచ్చిన పాలకులు మెజారిటీ ఓటు బ్యాంక్ పెంచు కొని గతంలో సామాన్య ప్రజలు పోడు కొట్టుకొని వ్యవసాయం చేస్తున్న గిరిజ నేతరుల భూములను లాక్కొని ఇది మాహక్కు అనడం పద్దతి కాదదని, ఇటువంటి నిరంకుశ దోరణి, అధికార అహంకార పాలనకు వలన గిరిజ నేతరులు ఒక్కటి కావాల్సిన అవశ్యకత ఉందన్నారు. హక్కుల సాధన కోసము ఉద్యమించాలని, బీసీ ముఖ్యమంత్రికి మద్దతు తెలపాలని లింగయ్య పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక ములుగు నియోజక వర్గం అధ్యక్షులు పోరీక సామల్నాయక్ దేవా నాయక్ యాకయ్య తది తరులు పాల్గొన్నారు.



ఆడబిడ్డగా ఆశీర్వదించాలి

అవకాశం కల్పించండి: బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తి రెడ్డి

నవతెలంగాణ-రేగొండ

ఆడబిడ్డగా ఆశీర్వదించి ఒకసారి అవకాశం కల్పించాలని బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోడవటంచ శ్రీ లక్ష్మీ నసింహ స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజల్లో చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతర మండలంలోని గుడెపల్లి భాగీర్ధిపేట. దుంపిలపల్లి. గ్రామాలలో రేగొండ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజలందరూ ఈసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గండ్ర రమణారెడ్డి గండ్ర సత్యనారాయణరావు వారి సభావాలు ఒకటేనని వారిని నమ్మి ఓటు వేస్తే ప్రజలు మరోసారి మోసపోతారని టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గహలక్ష్మి అని కొత్త నాటకానికి తెరిలేపారని నియోజకవర్గంలో కుటుంబ పాలన నడుస్తుందని ఈసారి ఓటుతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిఏడునుతుల నిషిధర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోసాని తిరుపతిరావు కాంతాల సర్వోత్తమ రెడ్డి మెతుకుపల్లి బుచ్చిరెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండెల రాజు కాంతాల నారాయణరెడ్డి. బండి శ్రీను గూడపల్లి భాగిద్ధిపేట్ దుంపిల్లపల్లె బిజెపి కార్యకర్తలు జున్నుతుల రాజు కరుణాకరు లింగంపల్లి తిరుపతిరావు రంజిత్ దేవేంద్ర చారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
10
గురువారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

పెరిక సంఘం మహిళా జిల్లా కన్వీనర్‌గా రాధిక నియామకం



నవతెలంగాణ-కాశిబుగ్గ

పెరిక కుల సంఘం వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ గా వరంగల్ నగరానికి చెందిన ముద్దసాని రాధిక నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం పెరిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ రాధికకు నియామక ఉత్తర్వులు అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగంలో రాణిస్తూ మహిళలకు స్ఫూర్తిదా యకంగా నిలుస్తున్న రాధిక పలువురు మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు డ్యాగల శ్రీనివాస్

నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్‌లోకి బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ డ్యాగల శ్రీనివాస్, పలువురు కార్యకర్తలు చేరారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధన్యతనిస్తామని హామీనిచ్చారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని స్వాగతీస్తూ అనూహ్య స్పందన ప్రజల నుంచి వస్తుందని, ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గాదెగోని శ్రీనివాస్ గౌడ్, మద్దిల కొమురయ్య యాదవ్, మద్దెల శ్యామ్, రాజకుమార్, మర్రి క్రాంతికుమార్, గొర్రె వినయ్ కుమార్, మద్దెల రాజు, చింతల కళావతి, ముత్యాల సశీల, స్వరూప, మెరుగు సావిత్రి, బానోతు భద్రు, బానోతు చిత్రు, ఇస్లావ్ హేలు, మోతిలాల్ తదితరులు చేరినట్లు ప్రకటించారు.



ఆశయం కేసీఆర్‌ది... ఆశీర్వాదం మీది

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజలు ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గెలుపొంది ప్రజల ఆశయాలను ఆచరణలో పెట్టి అమలు పరచడం జరుగుతుందని వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణం 7వ డివిజన్ లోని ఫిరంగిగడ్డ మరియు వడ్డెర కాలనీ ల లో మాజీ జెడ్పిటీసీ పాలకుర్తి సారంగపాణి అధ్వర్యం లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో ప్రవేశ పెట్టబోయే పథకాల గురించి కాలనీ ఓటర్లకు వివరించి, కారు గుర్తు పై వారి అమూల్యమైన ఓటు వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ ఇంచార్జ్ పిన్నింటి వెంకటేశ్వర్ రావు, అధ్యక్షులు ఏలికట్టే యాకయ్య, యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి సురేష్, బూత్ కన్వీనర్ అలకుంట సుధాకర్, కో-కన్వీనర్ బొంత కాంతం, బిఆర్ఎస్ నాయకులు వకీ లు సోమయ్యా, ఈలబెల్లిఆనందం, ఏలికట్టే నరేందర్, సుభాష్, ఆరోగ్యం, గాలిబ్, చెరిపెల్లి సుమన్ , చెరిపెల్లి అజయ్, బొంత యాకాంబరం, బొంత సోమయ్య, బొంత సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరూరికే గౌడన్నల మద్దతు

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గౌడ్‌కే తమ సంపూర్ణ మద్దతు అని గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసన్‌పర్తి గౌడ కులస్తులు హామీ ఇచ్చారు. బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన హసన్‌పర్తి గౌడ కులస్తులు శాలువాతో సత్కరించి స్వచ్ఛందంగా తమ సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు వల్లాల గణేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు వల్లాల యాదగిరి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌ను బారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో హసన్‌పర్తి గౌడ సంఘం కోశాధికారి బొనగాని రఘుపతి గౌడ్, డైరెక్టర్ లు వల్లాల సాంబయ్య గౌడ్, దొనికల సారంగపాణి గౌడ్, బొనగాని కుమారస్వామి గౌడ్, వల్లాల రవీందర్ గౌడ్, గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ 66వ డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, కులపెద్దమనుషులు ఆరెల్లి చేరాలు గౌడ్, జనగాని సంపత్ గౌడ్ (కాంట్రాక్టర్), ఎన్‌టీఆర్ మొగిలి గౌడ్, మేరుగు రవీందర్ గౌడ్, వల్లాల యుగేందర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్, వల్లాల రంజిత్ గౌడ్, బోనగాని సతీష్ గౌడ్, వల్లాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులపాలు చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి

కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొందపెట్టాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ప్రజలను అభ్యర్థించారు. బుధవారం గ్రేటర్ 66 వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా హసన్‌పర్తి పెద్దమ్మ తల్లి దేవాలయంలో పెద్దమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం యాదవనగర్‌కు చెందిన యాదవసంఘం అధ్యక్షుడు వేల్పుల సాంబయ్య ఆలియాస్ సదానందం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం హసన్‌పర్తిలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకుల్లి వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాజెక్టుల పేరుతో దోపిడి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోల్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆగమైండ్లన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రాక, ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేక రాష్ట్రం దుర్భరపరిస్థితిలో ఉందన్నారు. దీనికి అంతటికి కారణమైన పాలకులను వచ్చేఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా ఓడించాలన్నారు. ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు ఉన్నాయని ప్రజలు కాంగ్రెస్నుఓ ఆశీర్వదించేందుకు సిద్దంగా ఉన్నారని కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల బాధలు అడిగి తెలుసుకున్నారు.

పార్టీ పటిష్టత కోసంపని చేసేప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. నవంబర్ 40వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపును స్వర్గీయ కాంగ్రెస్ నేత తోకల దేవేందర్‌రెడ్డికి అంకితమని చెప్పారు. ఈ సందర్భంగా వివిద పార్టీల నుంచి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కంటెస్ట్ అభ్యర్థి నన్నెంశెట్టి స్వామి, మాజీ జెడ్పీటీసీ వింజమూరి వెంకన్న, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్, నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, దూడల ప్రకాష్, శీలం పృథ్వీరాజ్, గొర్రె కిరణ్, సాయిని రాంరాజు, వేల్పుల సంపత్‌యాదవ్, మేకల బాబు, జన్ను భద్రయ్య, పావుశెట్టి రాము, ఉప్పల కనకయ్య, తాళ్ల సారంగం పాల్గొన్నారు.



‘తూర్పు’ తీర్పులో మహిళా ఓట్లే కీలకం.. వరంగల్ తూర్పు పీఠం దక్కేదేవరికో..?

కాంగ్రెస్ కు కలిసొచ్చిన వరంగల్ ఇద్దరికి దక్కిన మంత్రి పదవులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి వరంగల్ నియోజకవర్గ ప్రజలకు పార్టీ లో ఎవరున్నారని కాదు గాని మంచి అభ్యర్థులను చూసి ఎన్నుకోవడంలో చైతన్యవంతమైన ఓటర్ల తీర్పు ఉంటది.ఇక్కడినుండే స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమం లో పోరాటాల గడ్డగా,కాకతీయ సామ్రాజ్యంలో నిలిచి గెలిచిన రాణి రుద్రమదేవి పరిపాలించిన వరంగల్ కు ఒక ప్రత్యేకత సంతరించుకుంది.1952 వరంగల్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 15 సార్లు జరిగిన శాసనసభ ఎన్నికల్లో 8 సార్లు కాంగ్రెస్, మూడుసార్లు స్వతంత్రులు, మూడుసార్లు టిడిపి, రెండుసార్లు టిఆర్ఎస్ అభ్యర్థులను విజయం సాధించినప్పటికీ, ఎన్నికల్లో ఎక్కువ సార్లు కాంగ్రెస్ విజయం సాధించిన విషయం విధితమే, కానీ ఈసారి వరంగల్ తూర్పు పీఠం ఎవరికి దక్కుతుందో అని పలువురు భావిస్తున్నారు. వరంగల్ నుండి బస్వరాజ్ సారయ్య, టి.పురుషోత్తంరావులు ఇద్దరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రి పదవి కూడా చేపట్టడం జరిగింది. వరంగల్ తూర్పులో మొత్తం ఓటర్లు 2,46, 282 ఉండగా అందులో పురుషులు 1,20,323, స్త్రీలు 1,25,621, ఇతరులు 338, మొత్తం 2,46282 ఉన్నారు. వరంగల్ మండలం నుండి పురుషులు 62,464, స్త్రీలు 64 0 97, ఇతరులు 2, మొత్తం 126 563, కిల వరంగల్ మండలం నుండి పురుషులు 57 859, స్త్రీలు 61 524, ఇతరులు 336, మొత్తం 11 97 19, 2018-20 19గణాంకాల ప్రకారం యువకుల ఓట్లు వరంగల్ మండలంలో పురుషులు 12 97, స్త్రీలు 996, మొత్తం 22 93, కిల వరంగల్ మండలం నుండి పురుషులు 13 94, స్త్రీలు 1080, ఇతరులు 2 , మొత్తం 24 76, వరంగల్ నియోజకవర్గంలో యువకుల ఓట్లు మొత్తం 4769 ఉన్నాయి. ఏది ఏమైనా పడితే వరంగల్ తూర్పు లో మహిళా ఓట్లే కీరకంగా మారుతున్నాయి.నూతన ఓట్లు నమోదు చేసుకోవడానికి గడువు ఇటీవలన పూర్తి అయినందువల్ల ముగింపు అయిన గడువు నుండి ఏడు రోజుల్లో ఇంకా ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నాదని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

వరంగల్ తూర్పులో ఎమ్మెల్యేల వివరాలు ..

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత 2009లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి బస్వరాజు సారయ్య, పీ ఆర్పీ నుండి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు బరిలో నిలువగా, బస్వరాజు సారయ్య కి 41,952 ఓట్లు, ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు 34,697 ఓట్లు రాగా, ఎర్రబెల్లి ప్రదీప్ రావు పైన 7,255 ఓట్ల మెజారిటీతో బస్వరాజు సారయ్య గెలుపొందారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం 2014లో టిఆర్ఎస్ నుండి కొండా సురేఖకు 88,641 ఓట్లు, ఐఎన్‌సి నుండి బస్వరాజు సారయ్యకు 33,556 ఓట్లు రాగా, బస్వరాజ్ సారయ్యపై టిఆర్ఎస్ నుండి కొండా సురేఖ 55,085 మెజార్టీ సాధించింది. 2018లో టిఆర్ఎస్ నుండి నన్నపనేని నరేందర్‌కు 83,922 ఓట్లు, ఐఎన్ సీ నుండి వద్దిరాజు రవిచంద్ర 55,140 ఓట్లు రాగా, వద్దిరాజు రవిచంద్ర పైన నన్నపనేని నరేందర్ 28,782 మెజార్టీ సాధించారు. 2004లో కాంగ్రెస్ నుండి బస్వరాజ్ సారయ్య, టిడిపి నుండి గుండు సుధారాణి పైన 41,167 మెజారిటీ, 1999 లో బస్వరాజ్ సారయ్య టిడిపి నుండి దొనపూడి రమేష్ బాబు పైన 9251 మెజారిటీతో, 1994 టిడిపి నుండి దోనపూడి రమేష్‌బాబు, టీ పురుషోత్తం రావు (కాంగ్రెస్) పైన 16438 మెజారిటీతో ,1989 టీ పురుషోత్తం రావు (కాంగ్రెస్) బసవరాజు సారయ్య (స్వతంత్ర) పైన 8,379 మెజారిటీ, 1985 టిడిపి నుండి బండారు నాగభూషణం రావు కాంగ్రెస్ నుండి అబ్దుల్ ఖాదర్ అహ్మద్ పైన 7888 మెజారిటీ,1983 బండారు నాగభూషణరావు (టిడిపి) భూపతి కష్ణమూర్తి (బిజెపి) పైన 8836 మెజారిటీ, 1978 ఆరేళ్ల బుచ్చయ్య(కాంగ్రెస్) భూపతి కష్ణమూర్తి (జనత) పైన 13271 మెజారిటీ, 1972 పి.ఉమారెడ్డి (కాంగ్రెస్) భూపతి కష్ణమూర్తి (ఎస్‌టిపిఎస్) పైన 1961 మెజారిటీ, 1967 టీఎస్ మూర్తి (స్వతంత్ర) బి.నాగభూషణరావు (కాంగ్రెస్) 15,846 మెజారిటీ, 1962 నాగభూషణరావు (స్వతంత్ర) మీర్జాషకూర్ బేగ్ (కాంగ్రెస్) 1718 మెజారిటీ, 1957 మీర్జా సుకూర్ బేగ్(కాంగ్రెస్) సత్యనారాయణ పైన 3006 మెజారిటీ, 1952 రాజలింగం (కాంగ్రెస్) సత్యనారాయణ (స్వతంత్ర) పైన 7326 మెజారిటీ సాధించారు. ఏది ఏమైనా పడితే ఈసారి ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి : సింగపురం ఇందిర



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నియంతత్వ పాలనకు చరమగీతం పాడాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. బుధవారం మండలంలోని తాటికాయల, రాయి గూడెం, క్యాతం పెల్లి, జానకిపురం గ్రామాల్లో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిత కోసం కాంగ్రెస్‌పార్టీ ఆరు సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామని అన్నారు. మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెలా రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్ ను అందిస్తామన్నారు. అంతేకాకుండా మహిళా మణులకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యాన్ని అందిస్తామని తెలిపారు. రైతులకు రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15000, ప్రతి ఏటా భూమిలేని పేదలకు 12000 అందించే కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రతి ఏటా వరి పంటకు రూ.500 బోనస్ గా అందిస్తామని ఆరోపించారు. గృహజ్యోతి పథకముతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం %డ% ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందించే పథకాలను చేపట్టిందాన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామన్నారు. వద్దులకు చేయూత పథకం ద్వారా ఒక్కొక్క వద్దునికి, వృద్దురాలికి రూ. 4000 నెలవారీ పింఛను, ఇద్దరికీ ఐదు వేల రూపాయల చొప్పున అందించే ప్రక్రియను చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమ కల్పించి ప్రతి ఒక్కరు ని ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి,మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, దివాకర్, మండల మహిళా అధ్యక్షురాలు యామిని సురేష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,పెద్ద పెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి విశ్వవిద్యాన్, మండల సీనియర్ నాయకులు గొట్టం శ్రీనివాస్, బొడ్డు లెనిన్, కొలిపాక దుర్గయ్య,మండల యువజన నాయకులు వికాస్ రెడ్డి,గ్రామ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు

వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-వరంగల్

నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ (తూర్పు)106- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సిబ్బంది కి నామినేషన్ ల స్వీక రణ ప్రక్రియ లో చేపట్టాల్సిన విధి విధానాలపై తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లా డుతూ నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు వారి సహాయం తీసుకోవచ్చు నని,ఇందుకోసం ఎంపిక చేసిన సిబ్బంది వారికి కేటాయించిన అంశా ల పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, అభ్య ర్థులు సరియైన ధవ పత్రాలు సమర్పించుకుంటే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు అందజేయాలని,ఒక వ్యక్తి 2 చోట్ల,4 సెట్ ల దరఖా స్తులు అందజేయడానికి మాత్రమే అనుమతి ఉందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తుంచుకోవా లని, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 2-బి అఫిడవిట్ ను సూచిస్తుందని అభ్యర్థి సూచించిన అన్ని కాలమ్స్ ను తప్పకుండా పూర్తి చేయాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, పార్ట్ -1 అనునది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన అంశాలను గురించి వివరిస్తుందని, ఎక్కడి ప్రాంత అభ్యర్థి ఐనా పోటీ చేయాలంటే, స్థానిక నియోజక వర్గానికి చెందిన వ్యక్తి బలపర్చాల్సిన అవసరం ఉంటుందని, పార్ట్ -2 ఇండిపెండెంట్ అభ్యర్థుల గురించి సూచిస్తుందని, వీరు పోటీ చేయాలంటే 10 మంది స్థానిక నియోజక వర్గ వ్యక్తులు బలపర్చాల్సి ఉంటుందని, ప్రాపర్టీ కి సంబంధించి సమాచారం కోసం అభ్యర్థి నుండి సమగ్ర సమాచారం తో కూడిన డిక్లరేషన్ ను తీసు కోవాలని, ఓత్ ఆఫ్ సీక్రసీ పాటిస్తూ ఎన్నికల విధు లు నిర్వహించాల్సి ఉంటుందన్న విషయాన్ని సిబ్బంది గుర్తుంచుకోవాలని,ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థిని నిర్ణయించేది నామినేషన్ మాత్రమేనని కావున ఎలాంటి అనుమానాలు ఉన్న నివత్తి చేసుకొని అధికారులు, సిబ్బంది బాధ్యత తో విధులు నిర్వహించాలని ఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్,డిప్యూటీ కమిషనర్ కష్ణ రెడ్డి, తహశీల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

యువత పోలింగ్ శాతాన్ని పెంచాలి : ప్రొఫెసర్ గాదె దయాకర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కెయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్ సుందర్ ఆధ్వర్యం లో జరిగిన కెయూ క్రాస్ రోడ్ లోని సురభి బ్యాంకెంట్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దయాకర్ టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-ఆర్డినెటర్‌గా నియమితులైన సందర్భంగా విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందించి మెడలో పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రొఫెసర్ గాదె దయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు,నిరుద్యోగులు గ్రామాలకు తరలి వెళ్లి పోలింగ్ శాతాన్ని పెంచాలి ఒక విద్యార్థి నిరుద్యోగి 100 మంది ఓటర్లను చైతన్యం చేసి ఒక్కరు వంద మంది తో వోట్ వేయించి ఓటింగ్ శాతాన్ని పెంచాలివిద్యార్థి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తతంగా ప్రచారం చేయాలి మరో నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుంది అని పేదల కష్టాలు తీరుతాయని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వంలో యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని, ఉన్నత విద్యను విద్య రంగాన్ని నాశనం చేశారని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత విద్యకు యూనివర్సిటీలకు పెద్దపీట వేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పే పార్టీ కాదని అమలు చేసి తీరుతుందని తెలిపారు.యువత వికాసం పథకం కింద డిగ్రీ పీజీ విద్యార్థులకు వారి చదువు కోచింగ్ అవసరరీత్యా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఐదు లక్షల అందిస్తామని తెలిపారు.అలాగే ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని మహిళలకు 500 రూపాయలకే గ్యాస్. సిలిండర్ అందిస్తామని ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని.అధికారంలోకి రాగానే మెగా డిఎస్సి వేసి ఉద్యోగాలు నింపుతామని గ్రూప్-1,గ్రూప్-2 నోటిఫికేషన్ వేసి టి.యస్.పి.యస్.సి ని ప్రక్షాళన చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పది యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.యూ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు గుగులోతు రాజు నాయక్,గుండేటి సుమన్ మార్క కిరణ్,వడ్డేపల్లి మధు, ఎం.డి పాషా,కేతపాక ప్రసాద్,స్ఫూర్తి,సరిత, స్నేహ,వినయ్,కొటేశ్వర్, రమేష్,క్రాంతి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుండాలు రౌడీయిజాలు చేసేవారు అవసరమా : నన్నపనేని

నవతెలంగాణ-వరంగల్

గుండాలు రౌడీజాలు చేసేవారు వరంగల్ తూర్పుకి అవసరమా అని వరంగల్ తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ అన్నారు. శివనగర్ స్టేషన్ రోడ్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బా కలో పార్లమెంటు సభ్యులు,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎలక్షన్ కమిషన్,పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అమానుషంగా దాడులు చేస్తే మీ అంతు చూస్తాం అన్నారు.బీజేపీ కులాల, మతాల మధ్య వైషమ్యాలు సూచిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. బీజేపీ అభ్యర్థి అహంకారంతో ఇష్టానుసారంగా దుర్భా షలాడి ప్రజల్లో చిల్లర గాళ్ళు అంటూ గుండాయిజం చేస్తున్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి వరంగల్ తూర్పులో పోటీ చేసి తప్పు చేసినం పరకాలోళ్ళ మంచోళ్ళు అని మాట్లాడారు.మా ప్రజలు వద్దనుకున్నప్పుడు ఇప్పుడు ఎందుకు వస్తున్నట్టు అన్నారు. గీసుగొండ వర్ధన్నపేట నుండి వచ్చి ప్రజలను ఆగం చేయకండి అన్నారు. అరాచక శక్తులు కావాలా ప్రజలు ఆలోచించాలి రాబోయే ఎన్నికల్లో ఈ అరాచక శక్తులన్నీ ఒకటై తెలంగాణ రాష్ట్రాన్ని వరంగల్ తూర్పు నియోజ కవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు.





ప్రపంచంలో ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరోగ్యాన్ని మించిన సంపద ఈ ప్రపంచంలో ఎక్కడ చూసినా దొరకదని ఆరోగ్యమే మహాభాగ్యమని నాగారం సర్పంచ్ మొంటె అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని నాగారంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశాల మేరకు మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ అధ్వర్యంలో వద్దులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మొంటె అరుణ్‌కుమార్ వైద్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ శాఖ వారు నాగారంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం హర్షణీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో వయోవద్దులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల నాగారం గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వద్దులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా నెలకు సరిపడా మందులు అందించటం జరుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మెన్ పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, డాక్టర్లు జి.కిషన్‌రావు, టి.మదన్‌మోహన్‌రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపల్లి శివకుమార్, జి.గంగాధర్, సాగర్, కె.సతీష్, బి.పవన్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు, వృద్దులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని స్వీప్ జిల్లా నోడల్ అధికారి నర్సింహమూర్తి అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో బుధవారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎథికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేందుకు వరంగల్ మహానగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఓటు హక్కు ఆవశ్యకత, కొత్త ఓటరుగా నమోదుపై మహిళా సంఘాల సభ్యులు, ఓబీ సభ్యులు, ఆర్పీలకు, స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు పోలింగ్ స్టేషన్ ఏవిధంగా తెలుసుకోవాలో తెలియజేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేష్‌కుమార్, టీఎంసీ రమేష్, సీఓ రమేష్, ఆర్పీలు, ఓబీ మెంబర్స్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ రథయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో నవంబర్ ఈనెల 4 నా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రథయాత్ర కరపత్రాలను సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బిర్రు యుగంధర్, దండు కొమరన్న, కరుణాకర్, కట్యారి ప్రేమ్, జన్ను చంటి, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవ తెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల గ్రామపంచాయతీ శివారు తండా జామ్ల తండా లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కి చేరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మద్ది రాజేష్ మరియు పులి వెంకన్న తెలిపారు బుధవారం కప్పి స్వాగతించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమి లేదని కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో ఈ పార్టీలో చేరినట్లు తెలిపారు వర్కింగ్ ప్రెసిడెంట్ మండల అధ్యక్షుడు కొంపల్లి శ్రీశైలం సమక్షంలో సీనియర్ నాయకులు బిచ్చనాయక్, వార్డు మెంబర్ గుగులోతుసంతోష్ నాయక్, సురేందర్ నాయక్, మహేష్, నరసింహ, ఉదయ్, కిరణ్, అత్తిరం, భూక్య రమేష్, వినోద్ కుమార్ రెడ్యా నాయక్ రామ్ దాన్ చేరినట్లు తెలిపారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బోటి మీది తండా గ్రామంలోని గుడుంబా స్థావరాలపై బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై మాధవ్‌గౌడ్ అందించిన వివరాల ప్రకారం బోటి మీది తండా గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఆబ్కారీ శాఖ సహకారంతో దాడులు నిర్వహించి, అక్రమంగా 15 డ్రమ్ములలో నిలువ ఉంచిన 2000 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ధ్వంసం చేసిన బెల్లం పానకం విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని వారు అంచనా వేశారు. నిబంధనల విరుద్ధంగా గ్రామాలలో గుడుంబా తయారీ సామాగ్రి నిల్వ ఉంచిన లేదా గుడుంబా త యారుచేసి అమ్మకాలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సీఈఓ రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యంకొనుగోలు కేంద్రా లను రైతులు వినియోగించు కోవాలని మధ్య వర్తుల దళారులను నమ్మకుండా నేరుగా పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించి, వారి సేవలను వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రజిని, ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి, సెంటర్ ఇంచార్జి ప్రభుదేవ్ ,వంశీ, రైతులు అమలి తదితరులు పాల్గొన్నారు.

దొరల గడీల పాలనను అంతం చేద్దాం : రేవూరి



నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ గాంధీ దీవెనలతో దొరల గడిల పాలనను అంతం చేసి ఇందిరమ్మ పాలనను తెచ్చుకుందామని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రేగురి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక స్వర్ణ గార్డెన్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అభ్యర్థి రేగురి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చిన తల్లి సోనియాగాంధీ మాటకు కట్టుబడి రాష్ట్రాన్ని ఇస్తే ప్రజలు గారడి మాటలుచెప్పే టీఆర్ఎస్ పార్టీ ని నమ్మి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు 10 ఏళ్ల అధికారాన్ని ఇస్తే మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన మోసకారి కేసీఆర్ గానీ అన్నారు. మరో ఐదేళ్ల కేసీఆర్‌కు అధికారాన్ని అప్పజెప్పితే పుట్టపోయే బిడ్డకు రూ.1.50లక్షల అప్పు చేస్తారని అన్నారు. భావితరాల యువతను భవిష్యత్తు దృష్టి పెట్టుకొని వారికి ఉద్యోగాలు ,ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇచ్చే పార్టీని మనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఐదేళ్ల అవకాశం ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని, నిరుద్యోగులకు, రైతులకు ,భద్రత కల్పిస్తుందని అన్నారు. 6 గారంటీ కార్డులతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించబోతుందని అందుకు మీసహకారం ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. చల్లా ధర్మారెడ్డి భూ కబ్జాదారుడు, అభివద్ధి ద్రోహి అన్నారు. పరకాలలో ఇప్పటివరకు ఎలాంటి అభివద్ధి జరగలేదని పరకాలకు కావాల్సింది వ్యాపారాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలు, ఉపాధి సంస్థలు, పరిశ్రమలు కావాలి అని వాటి ద్వారానే అభివద్ధి జరుగుతుందని అన్నారు. పైరలతో నా దగ్గరికి ఎవరు రావలసిన అవసరం లేదని నన్ను నేరుగా కలవచ్చని మీ అభివద్ధి నా ఎజెండాతో ముందుకు సాగుతానని అన్నారు. ఈ నెల 3 నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు .అనంతరం నియోజకవర్గంలోని నడికూడా, ఆత్మకూర్ ,పరకాల దామెర ,గీసుకొండ ,సంఘం మండలాల నుండి టిఆర్ఎస్ ,బిజెపి నుండి భారీ స్థాయిలో పార్టీలు చేయడంతో వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఎన్నికల పరిశీలకులు రవీందర్ దాల్వి ,అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ శరత్ ,రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య ,శోభ రాణి ,పరకాల మండల పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి ,నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ,నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు ఎంపిటిసిలు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా

- పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం, పోతిరెడ్డిపల్లి, పన్యా నాయక్ తండా, వాకుడొత్ తండా గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమం వైపు కాంగ్రెస్ పయనిస్తుంటే అవినీతి వైపు బీఆర్ఎస్ పార్టీ పయనిస్తుందన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలని, తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇస్తే కేవలం కుటుంబ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సన్నూర్‌కు చెందిన గిరిజన మోర్చా జిల్లా నాయకుడు భూక్య భిక్షంనాయక్, తేజవత్ సంతోష్ నాయక్, ఎంసీపీఐ పార్టీ నాయకులు భూక్య రాము, గుబ్బెడి తండాకు చెందిన భద్రు సింగ్, చొక్లా నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ అమ్యా నాయక్, నాయకులు నెమరుగొమ్ముల వెంగల్‌రావు, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకన్న, మాచర్ల ప్రభాకర్, కుందూరు విక్రం రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు మునిత, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చినపాక ఎల్లయ్య, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

రుద్రగూడెంలో బీఎస్‌ఎఫ్ కవాతు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రుద్రగూడెం గ్రామంలో బుధవారం కేంద్ర పోలీసు బలగాలు (బిఎస్ఎఫ్), పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. రుద్రగూడెం గ్రామంలోని ప్రధాన రహదారిలో కవాతు నిర్వహించిన సందర్భంలో సిఐ పుల్యాల కిషన్ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల కోడ్ను ఉపసంహారిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలను హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో కేంద్ర పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్సై నగేష్, నల్లబెల్లి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాద్‌లో ఈనెల 18న నిర్వహించనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని కొంకపాక, గోపనపల్లి, అనంతారం గ్రామాలలో కరపత్రం విడుదల చేసి చైతన్య పరిచారు. మంద కృష్ణ నాయకత్వంలో గత 29 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కొరకు నిరంతరము పోరాడుచున్నా, ప్రతి రాజకీయ పార్టీ వర్గీకరణను సమర్థిస్తూ చట్టసభలలో దాని ప్రస్తావనే చేయలేకపోవుచున్నారన్నారు. బిజెపి పార్టీ వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని చెప్పి తొమ్మిది సంవత్సరాల నుండి మభ్యపెడుతుందని అన్నారు. ఈ శీతాకాల సమావేశాలలో ఏబిసిడి చట్టబద్ధత కల్పించేలా మన యొక్క సత్తా చాటుటకు గ్రామ గ్రామాల తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల రమేష్, గద్దల సంపత్, జేరిపోతుల సుధాకర్, జేరిపోతుల నరేందర్, ప్రవీణ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామంలో సెయింట్ ఆగస్టిన్స్ యూత్ ఆధ్వర్యంలో గత 12 రోజులుగా జరుగుతున్నటువంటి ఫాదర్ కొలంబో మెమోరియల్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేతగా వడ్డేపల్లి (పురిగుట్ట) టీం నిలిచింది, ద్వితీయ బహుమతి మడికొండ టీం నిలిచింది. ఈ కార్యక్రమానికి బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా కరుణాపురం గ్రామ సర్పంచ్ కలకోటి అనిల్‌కుమార్, విచారణ గురువులు ఫాదర్ సుధాకర్, విద్యానికేతన్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఫాదర్ జియో పాల్గొని ప్రథమ బహుమతి రూ.15 వేలు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ. 7వేలు,ట్రోఫీ లను ఇరు టీముల కు అందజేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత యువత చెడు బాటలో పయనించకుండా క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అతి తక్కువ సమయంలో క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేసినందుకు కరుణాపురం యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సామెల్, వినయ్, హేమంత్, లక్కీ, యూత్ సభ్యులు గుర్రపు ప్రవీణ్, అజయ్, ప్రశాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

మెజారిటీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికుడ

పరకాల నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని భారీ మెజారిటీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల నియోజకవర్గ బిఆర్ ఎస్‌పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు సమితి చైర్మన్లు కమిటీ సభ్యులు, మండల గ్రామ కన్వీనర్లతో హనుమకొండలోని వారినివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్లలో జరిగిన అభివద్ధి పనులు సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు.

అందరి సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం అని కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు కమిటీ సభ్యులు, రైతు సమితి చైర్మన్లు కమిటీ సభ్యులు, మండల గ్రామ కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లిలో బీజేపీ, కాంగ్రెస్ ఖాళీ

నవతెలంగాణ-నడికూడ

బిఆర్ఎస్‌కు కంచుకోట పరకాల అని,ఇప్పుడే అధికారంలో వచ్చినట్టు పగటి కళలుకంటున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని పరకాల బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పరకాల బి ఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే ప్రజలంతా బిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో నాయిని ప్రచారం



నవతెలంగాణ-సుబేదారి

మార్నింగ్ వాకర్స్‌తో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హన్మకొండ ఆర్ట్స్,సైన్సు కాలేజిలో బుధవారం ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఈసారి తమ ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరినీ కలిసి కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల గూర్చి వివరిస్తూ ముందుకు సాగారు. బీ ఆర్ ఎస్ పాలనలో అభివద్ధి శూన్యం అని ఆయన అన్నారు. ఈసారి కాంగ్రెస్ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలిచ్చేంతవరకు ఉద్యమిస్తా



నవతెలంగాణ- శాయంపేట

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చేంతవరకు ఉద్యమిస్తానని సీపీఐ భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి వంగరి సాంబయ్య అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామ శివారులోని సర్వేనెంబర్ 633 ప్రభుత్వ భూమిలో గత 15నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రాంతాన్ని బుధవారం ఆయన సందర్శించి గుడిసె వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 నెలలుగా మీరు చేస్తున్న పోరాటంలో చేయూతనివ్వని పార్టీలకు నవంబర్ 30న జరగనున్న ఎన్నికలలో మీ ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అమలు కాని హామీలతో ప్రజల ఓట్లతో అధికారం పొందాలని తహతహలాడుతున్నారని అన్నారు. బూర్జువ భూస్వామ్య పెట్టుబడి పార్టీలకు నిరుపేదల సమస్యలను పట్టిం చుకోరని విమర్శించారు. ఈ ఎన్నికలలో గెలుపోటములు సహజమని, మీ పోరాటంలో ప్రత్యక్షంగా ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఎటువంటి కేసులకైనా భయపడకులేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో తనను గెలిపించాలని గుడిసె వాసులను కోరారు.

అమ్ముడుపోయే వ్యక్తికి టికెట్ ఇవ్వడం హాస్యాస్పదం

- డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి చేసి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ కాంగ్రెస్ జెండామోస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న నాకు బుధవారం పార్టీ టికెట్ రాకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండలోని జక్రియ ఫంక్షన్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 30 ఏళ్లుగా కాంగ్రెస్‌లో పని చేస్తున్నాను. బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయిన నాయకుడికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం హాస్యాస్పదం కాంగ్రెస్ టికెట్ వచ్చిన అభ్యర్థి కాంగ్రెస్, బీజేపీ తొత్తు. కాంగ్రెస్ కష్టకాలంలో ఆదుకున్న వారికే టికెట్ ఇస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కానీ మోసంచేసిన వారికి టికెట్ ఇస్తే గెవలరని అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీచేసి గెలిచే సత్తా తనకుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా ఆలోచించాలి లేదంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీలో ఉంటానని జంగా రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో నన్ను మీరు గెలిపిస్తే మీకు నేను ఎల్లవేళలా అండగా ఉంటే నా సొంత 50 వేల కోట్ల నిధులతో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ కట్టిస్తా, అదేవిధంగా ప్రతి డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తా అనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ మాజీ ప్రెసిడెంట్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మళ్లీ గెలిచేది మనమే : ఎమ్మెల్యే చల్లా




నవతెలంగాణ-నడికూడ

కాంగ్రెసోళ్ల గాలి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని అంబేడ్కర్ యువజన సంఘం యువత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు రాగానే అధికార దాహంతో మాయమాటలు చెప్పే కాంగ్రెస్,బిజెపి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కార్యకర్తలంతా పార్టీ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రేకుల సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, రైతుబంధు కోఆర్డినేటర్ సుదాటి వెంకన్న, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, యూత్ నాయకులు గుడికందుల శివ, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి చింతల అరుణ భాస్కర్, 20 మంది యూత్ నాయకులు బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు జయపాల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పాలనే ...



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో ఈ సారి జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలం లోని ఆయా గ్రామాల్లో జోరుగా విస్తత ప్రచారం నిర్వహిస్తు న్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి స్వయంగా ప్రజల్లోకి వెళ్లి ఓటర్లకు వివరించారు.ప్రధానంగా రోళ్ళకల్, చౌటపల్లి,గోపనపల్లి,మంగ్యా తండా,మూడెత్తుల తండా,కల్లెడ, కొంకపాక, టి.సోమారం,చెరువు ముందు తండా,పర్వత గిరి గ్రామాల్లో బుధవారం ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మంగ్యా నాయక్,నాగార్జున,రమేష్,మూడు యాఖూ నాయక్,ఎంపిటిసి లావుడ్య సరోజన, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామం నుండి 20 కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నాగరాజు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేయాలని అన్నారు.

టిడిపి నేతల సంబరాలు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి 52 రోజులపాటు జైలులో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిలు రావడంతో టిడిపి నేతలు ఆనందం వ్యక్తం చేశారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి ఎండి.రహీమ్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేడ్కర్ సెంటర్ లో టిడిపి నేతలు మిఠాయిలు పంచి వారి ఆనందానికి పంచుకున్నారు. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బెయిల్ మంజూరు కావడంతో తప్పుడు కేసులో ఇరికించిన చంద్రబాబు నాయుడుని ఈరోజు కడిగిన ముత్యంలా బయటికి వచ్చాడన్నారు. మా ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం సైకో జగన్ నిన్ను నీ మంత్రులను నీ ఎమ్మెల్యే లను ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా చంచలగూడ జైల్లో పెట్టి చిప్పకూడు తినిపిస్తాం ఖబర్దార్ జగన్, ఆంధ్రప్రదేశ్లో నువ్వు చేసింది ఏమి లేదు భూ కబ్జాలు, పెరిగాయి రౌడీయిజం చేయడం నీ ఎమ్మెల్యేలు నీ మంత్రులు పెంచి పోషిస్తునవ్, ఆనాడు చంద్రబాబు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ఆంధ్రప్రదేశ్ లో కనపడుతున్నాయి తప్ప నువ్వు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు,ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెక్కొండ మండలంలో దొంతి జోరు

నవతెలంగాణ-నెక్కొండ

మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీలో చేరరు .ఈ కార్యక్రమంలో దీక్షకుంట గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ కుసుమ చెన్నకేశవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి నవీన్ మేరుగు కుమారస్వామి కొయ్యడ రాంబాబు. నూతనంగా పార్టీలోకి విచ్చేసిన వారికి స్వాగతం తెలిపారు దీక్షకుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎదురబోయిన ఐలయ్య ఎర్రం మహేందర్ బండారి కుమారస్వామి దోనికెన ఏకంబ్రం బండారి రాంబాబు కొయ్యడ శ్రీనివాస్ చెలిమెల వెంకన్న చీర భద్రయ్య బొమ్మెర కుమారస్వామి బొమ్మెర మల్లికార్జున్ కి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం



నవవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో చింత నెక్కొండ గ్రామంలో కె ఆర్ నాగరాజు ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మండలంలో ని పలు గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో రోళ్ళకల్, చౌటప ల్లి, గోపనపల్లి, మంగ్యా తండా, మూడెత్తుల తండా, కల్లెడ, కొంకపాక, టి.సోమారం, చెరువు ముందు తండా, గోపనపల్లి, చౌటపల్లి, చింత నెక్కొండ, తూర్పు తండా, బూరుగుమల్ల, వాల్య తండా, పర్వతగిరి గ్రామాల్లో బుధవారం ప్రచారం కొనసాగించారు. గ్రామాలలో గ్యారెంటీ పథకాల గురించి చెప్పారు. ఇంటింటికి నాగరాజు హస్తం గుర్తు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్‌రావు, గొడు గు బిక్షపతి, భాస్కర్ నాయక్, కూసం రామచందర్, ఎంపీటీసీలు బొట్ల మహేం ద్ర, సరోజన, నాయకులు మిట్టపల్లి నాగార్జున, జనార్దన్, తిరుపతి, ఓరుగంటి శ్రీనివాస్, పంతులు నాయక్, ఉప సర్పంచ్ మనెమ్మ, యాకోబు నాయక్, మంగా నాయక్, మంగ్యా నాయక్, నాగార్జున, రమేష్, మూడు యాఖూనాయక్, ఎంపిటి సి లావుడ్య సరోజన, నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామం నుండి 20 కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నాగరాజు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేయాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా వీరారెడ్డి

నవతెలంగాణ-బయ్యారం



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ములుకూరివీరారెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియామాక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌లో చోటు కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రి బాలరాం నాయక్‌కు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్, మాజీ అధికార ప్రతినిధి దేవారపు ప్రకాష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, వార్డు మెంబర్ సూరం సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గౌరీశెట్టి వెంకన్న, బండి యాదగిరి గౌడ్, గండు శ్రీనివాస్, రామగిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బయ్యారం వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రానికి చెందిన మబ్బు శరబందు కుమారుడు వెంకటేశ్వర్లు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ కాన్వకేషన్ కార్యక్రమంలో పిహెచ్డి పట్టాను సాధించాడు. ఇతను అంతర్జాతీయ సంబంధాల విభాగంలో రీసెర్చ్‌ను పూర్తి చేశారు. భారత్-జపాన్ దౌత్య సంబంధాలు, భారత- జపాన్ ఆర్థిక వ్యవస్థ పై పరిశోధన పత్రాన్ని ప్రొఫెసర్ కావేరి బెంజిమెన్ (గ్రిడ్) ఆధ్వర్యంలో పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు. బయ్యారం వస్త్వవ్యుడైన వెంకటేశ్వర్లు డాక్టరేట్ పొందటం ఊరికి గర్వకారణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



హెల్త్ వెల్నెస్ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

నేషనల్ క్వాలిటీ అస్సెస్మెంట్ తనిఖీ బృందం రెండవ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. అంబరీష్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని హెల్త్ వెల్నెస్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ల బృందం జిల్లాలోని బయ్యారం పిహెచ్‌ఎస్సి పరిధిలోని బాలాజీపేట,జగ్గు తండా,కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెడ్యాల, వేమునూరు మల్యాల పీఎస్‌సి పరిధిలోని ఆమన్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నెల్లికుదురు పరిధిలోని నరసింహుల గూడెం, హెల్త్ వెల్నెస్ కేంద్రాలను రాష్ట్ర నోడల్ పర్సన్ జే.వి శ్రీనివాస్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో ముఖ్యంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్, యువిన్ యాప్, ఐహెచ్ఐపి, ఈ సంజీవని, అసంక్రమిత వ్యాధులు, నేషనల్ ఇరాడికేషన్ ప్రోగ్రాం లెప్రసీ, నేషనల్ వెక్టార్ బాన్ కంట్రోల్ ప్రోగ్రాం, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు, టీబీ ప్రోగ్రాం, ఆల్ నేషనల్ హెల్త్ ప్రోగ్రాం పర్యవేక్షించడం జరిగింది. క్వాలిటీ అసెస్మెంట్ ఇంప్రూవ్‌తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయో మెడికల్ వేస్టేజ్ ని సిస్టమాటిక్ పద్ధతిలో డిస్పోస్ చేయాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్, డాక్టర్ వంశీకృష్ణ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కె.వి.రాజు, డిపిఎం రుక్ముదిన్ వైద్యాధికారులు, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతమ్మ సూపర్వైజర్ మంగమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై అవగాహన

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో కైలాస సత్యవతి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వ్యవహాల వల్ల కలిగే అనర్థాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై సంతోష్ పాల్గొని ప్రచారవాహనంను ప్రారంభించి బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, బాలికల పైన లైంగిక వేదింపులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వసుంధర, కౌన్సిలర్ సుమలత, మండల కమ్యూనిటీ మొబిలైజర్స్ చిత్తారి సోమన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీని కూల్చివేయడమే నిజమైన నివాళి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ వ్యవస్థను కూల్చి నప్పుడే అమరులకు నిజమైన నివాళి అని చందన్న అన్నారు.నవంబర్ నేటి నుంచి 9 వరకు వాడవాడల సంస్మరణ సభలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు.కేసముద్రం మండల కలువల ఎదునూరి వెంకన్న,జంపాల మల్లేశమ్ల స్తూపం వద్ద జండాను భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రవి మాట్లాడుతూ భూమి కోసం, పని కోసం కనీస అవసరాలు తీర్చుకోవటం కోసం అంతిమంగా వ్యవస్థ మార్పులక్ష్యంగా పోరాడుతూ వందల వేల మంది ప్రాణాలు త్యాగం చేశారన్నారు. వారిని స్మరించుకుంటూ ఈ దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతఉన్మాద భావాలను, దుర్మార్గపు దాడులను అడ్డుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కే భాస్కర్ రెడ్డి, కందాల రంగయ్య,మండల నాయకులు ఈర్ల వెంకన్న మల్లన్న, పీఎల్వై నాయకులు జంపాల రాము తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించాలి..

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ఉద్యమం కో సం పోరాడిన వారిని గుర్తించా లని వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆనాటి తెలంగా ణ ఉద్యమ నాయకులు కోట ర త్నాకర్ రెడ్డి అన్నారు. బుధవా రం మండలంలోని బురహాన్ పురం గ్రామంలో కోట రత్నాకర్ రెడ్డి అధ్యక్షత న తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఉద్యమ కారులు పలు తీర్మానాలు చేశారు. తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించి ఆ మోదించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారులు కోట రత్నాకర్ రెడ్డి, ఎస్కె మౌలానా, బోడ రవి, గంధసిరి సోమన్న,అజ్మీర పర్శ నాయక్, మేకపోతుల వెంకన్న, అజ్మీర హనుమ,బోడ రమేష్,కుంభం ప్రశాంత్, అజ్మీర వీరన్న,అజ్మీర లక్ష్మణ్, రేఖ వెంకటనారాయణ, ఉద్యమకారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కర్ర అశోక్ రెడ్డి తల్లి కర్ర కొములమ్మ ఇటీవల వద్ధాప్యంతో మతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బియ్యాల సోమేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. వారి వెంట నాయకులు మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, నాయకులు శ్రీరాం సుదీర్, బొమ్మెరబోయిన రాజు, పాకనాటి సునీల్ రెడ్డి, మద్దెల ఆంజనేయులు, కాసాని కుమార్, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, తాండాల చంద్రయ్య ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ-నెల్లికుదురు



యూత్ కాంగ్రెస్ నెల్లికుదురు టౌన్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన దొంతుల శ్రీకాంతును నియమించినట్లు యూత్ కాంగ్రెస్ మహబూబాద్ జిల్లా కార్యదర్శి మద్ది రాజేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని యూత్ నాయకుల కలిసి బుధవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ అభివృద్ధి కోసం వారి సమస్యల మీద పోరాడుతున్నందుకు అతనికి ఈ పదవిని కట్టబెడుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన టౌన్ అధ్యక్షుడు మాట్లాడుతూ యూత్ సభ్యుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానన్నారు. నాకు ఈ పదవిని కట్టబెట్టిన గ్రామ మండల డివిజన్ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం మండల ఉపాధ్యక్షులు రేఖ అశోక్, నాగరాజు రత్నపురం భీమన్న , కోతి శ్రీకాంత్ ,తరాల మహేష్ పండు మహేష్ మురళి పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో తప్పనిసరిగా పాల్గొనాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల పోలింగ్ సమర్థవంతంగా చేపట్టేందుకు విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా పాల్గొనాల్సిందేనని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. బుధవారం అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీలలో ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల పోలింగ్ శిక్షణలో భాగంగా రెండవ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ ఫాతిమా హైస్కూల్లోనూ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత ఎన్నికల శిక్షణ నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికల పోలింగ్ విధులను కేటాయించిన అధికారులు తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనవలసినదేనని స్పష్టం చేశారు. అలాగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పోలింగ్ అధికారి పోస్టల్ బ్యాలెట్ తీసుకొని పూర్తి చేసి అదే రోజు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అలాగే జిల్లాలో తొలిసారిగా పోలింగ్ కేంద్రాలకు రాలేని 18వేలదివ్యాంగులకు, వయోవృద్ధులకు 12డి ఫామ్ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులను, 80 సంవత్సరములు దాటిన వయోవృద్ధులను గుర్తించి ఓటరు జాబితాలో మార్కింగ్ చేయడం జరుగుతుందని వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేసి ఉన్నందున మార్కింగ్ చేసిన ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వస్తే ఓటు వేయనీయరాదన్నారు. అక్టోబర్ 31 లోపు ఓటు హక్కు నమోదు చేసుకున్న వారందరికీ ఓటర్ గుర్తింపు కార్డులు ఏ పిక్ లను త్వరలోనే పోస్టల్ శాఖ నుండి స్పీడ్ పోస్ట్ ద్వారా ఓటర్ ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సుబ్బారావు విద్యాశాఖ అధికారి రామారావు ఎన్నికల పోలింగ్ శిక్షణ నోడల్ అధికారి సూర్యనారాయణ తాసిల్దార్ నాగ భవాని ఎంపీడీవో రవీందర్ పాల్గొన్నారు.

ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చని పంచాయతీ కార్యదర్శి

అరిపిరాల 5వార్డు మెంబర్ కుదునూరి లక్ష్మణ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానాలను అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శి అలసత్వం ప్రదర్శిస్తూ పంచాయతీ చేసిన తీర్మానాలను తన స్వలాభం ఉంటేనే అమలుపరుస్తూ మిగతా వాటిని పక్కకు పెడుతూ గ్రామ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని మండలంలోని హరిపిరాల గ్రామపంచాయతీ 5వార్డు మెంబర్ కుదునూరి లక్ష్మణ్ అన్నారు. బుధవారం గ్రామంలోని తన ఇంట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి దేవయ్య తన ఇష్టం వచ్చినట్లు పనిచేస్తూ పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం పని చేయాలని చెప్పినా కూడా వినిపించుకోకుండా సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన వివరాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నతాధికారులను తప్పుదో పట్టిస్తున్నాడని ఆరోపించారు. గ్రామంలో సుమారు రెండు కోట్ల 50 లక్షల రూపాయల పనులు జరగగా వాటికి సంబంధించిన వివరాలు ఇవ్వండి అని అడుగుతే ఇవ్వకుండా వాటికి సంబంధించిన పేపర్ల ఖర్చుకు 9500 చెల్లించని నోటీసు పంపడం సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమే అని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ప్రభుత్వమే అడిగిన సమాచారం ఇవ్వాలని చట్టం చెబుతుందన్నారు. గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా మద్యపాన నిషేధాన్ని అమలు చేద్దామని గ్రామంలో తీర్మానం చేయగా ఇదేమిటి మన ఊళ్లో ఒక్కటేనా మండలంలో అన్ని గ్రామాలు అదేవిధంగా చేస్తున్నాయా అని ఎదురు ప్రశ్నించడం అతని నైజం అని గ్రామంలో ఇంటి నిర్మాణాలకు దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వకుండా ఇచ్చిన వాటికి సరైన ఆధారాలు చూపించకుండా ఇస్తున్నాడని అన్నారు. ఇలాంటి విషయాలను మండల పంచాయతీ అధికారి ఎంపిఓ గౌస్‌కు తెలిపిన కూడా పట్టించుకోవడంలేదన్నారు. పంచాయతీరాజ్ నిబంధన ప్రకారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నివాసం ఉండకుండా వేరే ఊరు నుండి వస్తు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. గ్రామంలో వద్ధాప్య పెన్షన్లను పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పంచుతున్న కొంతమంది గ్రామంలో లేని వారి పెన్షన్లను మరియు వేలిముద్ర పడని వారి పెన్షన్లను కార్యదర్శి వేలిముద్ర వేస్తూ డబ్బులను తీసుకొని తన యొక్క గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ ద్వారా అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించాడు. ఇలాంటివి ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి చేస్తూ పాలకవర్గ సభ్యులను తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూటకపు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మొదటిసారి జరిగిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండవసారి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ అమలు అమలు చేయకుండా మళ్లీ మూడోసారి అధికారంలోకి రావడానికి బూటకపు హామీలు చేస్తూ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ ఏరియాలో తెలంగాణ ప్రభుత్వం సక్రమంగా మూడు గంటల కరెంటు అందించడం లేదని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే దానికి బిఆర్ఎస్ నాయకులు మూడు గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు.ఈ మధ్యకాలంలో టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి రైతు బంధు రైతులకు ఉపయోగం లేని సమయంలో ఇస్తున్నారని మాట్లాడితే దానిని వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ రైతుబంధు వద్దని మాట్లాడుతున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. పాలకుర్తిలో మార్పు రావడం కోసం ప్రజలు యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బలపర్చిన ఆమె కోడలు స్థానికురాలు బీటెక్ చదువుకున్న యువ నాయకురాలు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

తడి పొడి విధానంతో కాలుష్య నివారణ

కో కార్బన్ ఎక్స్ సొసైటీ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తడి పొడి విధానంతో కాలుష్యాన్ని నివారించవచ్చని కో కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ, కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఎండి రమేష్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో రోజు రోజుకు పర్యావరణం పెరుగుతున్న దిశలో వాతావరణ కాలుష్యం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే రైతాంగం పండించే పంటలలో భాగంగా వరి క్షేత్రస్థాయిలో దేశంలో ఎక్కువ రైతులు పనిచేస్తున్నారని, అందులో భాగంగా వరి నాటు వేసిన క్రమంలో 15 రోజులు తర్వాత నీటిని ఆరుతూ పారుతూ తడి పొడి విధానంలో చేయాలని సూచించారు. దీనివల్ల మిథైన్ వాయువులు తగ్గించడంతో వై పిలుకముక్కకు గట్టిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కుమార్, హరిపిరాల, చీకటయపాలెం సర్పంచ్లు రావుల మమత-జగదీశ్వర్ రెడ్డి, బూర్గుల సరోజన బివెంకన్న, ఎంపిటిసి వల్లపు గోపమ్మ మల్లయ్య, చేయూత సంస్థ ప్రతినిధులు శ్రీదేవి, భాస్కర్ చారి, మహేష్ ,నాగరాజు, మురళి, కార్తీక్,రైతులు పాల్గొన్నారు.



రావిరాల గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఆరె తరుణ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రవిరాల గ్రామానికి చెందిన ఆరే తరుణ్‌ను కాంగ్రెస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జేల్లా యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలోని బుధవారం ఆ గ్రామస్తులు కలిసి నియామక పత్రాన్ని అందించారు. నూతన కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ నాకు ఈ పదవిని కట్టబెట్టిన గ్రామ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్, మండలం యూత్ ఉపధ్యక్షులు రేఖ అశోక్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కత్తుల కిష్ట, వెంకట్ రెడ్డి, వెంకన్న, యాకాంతం, సతీష్, యాకయ్య, కుమార్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో వీడియో ఫోటోగ్రాఫర్స్‌ను వినియోగించుకోవాలి : దయాకర్‌గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలక్షన్ డ్యూటీలో ఫోటోగ్రాఫర్స్ మిత్రులు వీడియో గ్రాఫర్స్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కానీ ఈ ఎన్నికల్లో మా సేవలు వినియోగించుకోకుండా సిబ్బందిచే ఫోటో వీడియో తీపించడం సబబు కాదని ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కమిటీ మెంబర్ పల్లె దయాకర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వీడియో గ్రాఫిక్ గురించి తెలియని జూనియర్ అసిస్టెంట్, ప్రభుత్వ సిబ్బందికి కెమెరా గురించి అవగాహన లేని వారికి కెమెరాలు ఇచ్చి వీడియో గ్రాఫి చేయిస్తున్నారు. ఇలా చేయించడంతో మాకు నష్టం జరుగుతుందన్నారు. అన్ని జిల్లాల్లో ఎలక్షన్ డ్యూటీలో ఫోటోగ్రఫీ వృత్తిలో ఆరితేరిన వీడియో గ్రాఫర్లే వీడియో తీస్తున్నారు. కానీ మహబూబాబాద్ జిల్లాలో 15 నుండి 20 రోజులుగా జిల్లా అధికారులు వీడియో గ్రాఫర్లతో వీడియో తీయించి ఇప్పుడు వీడియోగ్రాఫర్లు తమకు రోజుకు ఎంత డబ్బులు కట్టిస్తారని అడగడంతోపాట్ట కొడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీన్ని పున పరిశీలన చేసి నిజమైన వీడియో గ్రాఫర్లచే వీడియోగ్రఫీ చేయించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

- సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు కోరారు. నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని శ్రీరంగదాసు మదవన్న స్మారక స్థూపాలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జెండాలు ఎగరవేయడం జరిగింది. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు రాష్ట్ర నాయకులు మండల వెంకన్నలు మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో దున్నే వాడికే భూమి కావాలని దొరలు భూస్వాముల భూములు పంచాలని పేద వాడి రాజ్యం రావాలని నూతన ప్రజా స్వామ్య విప్లవ లక్ష్యం కోసం సాగుతున్న పోరాటంలో అనేక మంది వీరులు నవంబర్ మాసంలోనే రాజ్యం చేత బూటకపు ఎన్కౌంటర్లు మాఫియా గుండాల చేత హత్య లు అనారోగ్యంతో మరణించిన వారు ఎక్కువ మంది ఉన్నారని, వారి ఆశయాలను పునికిపుచ్చుకొని ప్రతి సంవత్సరం సంస్కరణ సభలను నిర్వహిస్తూన్నామని, అందులో భాగంగా మహబూబాబాద్ కామ్రేడ్ శ్రీరంగ దాసన్న కాలంలో ఎమర్జెన్సీ కాలంలో బూటకపు ఎన్కౌంటర్లో హత్యగావించబడ్డారు.

ఈ సమావేశంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కే బాబన్న, గుజ్జు దేవేందర్, డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య, బట్టు చైతన్య, పర్వత కోటేష్, బానోతు దేవేందర్, బోనగిరి మధు, కుక్కమూడి యాకయ్య,గుజ్జు కృష్ణవేణి, మంద పద్మ, ఎండి కవిత, సయ్యద్ నిజాముద్దీన్, అనిత, కల్పన, మునిత, ఏకాంబరం పాల్గొన్నారు.

బయ్యారం : భూమి, భుక్తి, విముక్తి కోసం ఎందరో విప్లవ వీరులు తమ ప్రాణాలని అర్పించారని వారి ఆశయ సాధనలో మనందరం ముందుకు పోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కాచనపల్లి అమరవీరుల స్తూపం పై, తెలంగాణ అమరవీరుల స్తూపంపై తుడుం రామయ్య స్తూపం పై ఎర్ర జెండాలు ఎగరవేసి వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, బయ్యారం సమీక్ష మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో పేద ప్రజల కోసం బానిసత్వం పోవాలని దోపిడి వ్యవస్థను మార్చాలని ఎంతోమంది భారత విప్లవ ఉద్యమంలో విప్లవకారులు అమరుల య్యారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం మన మందరం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, సంయుక్త మండల నాయకులు పూజల లచ్చయ్య, కత్తి అశోక్, బత్తుల ధనంజయ, ముత్యాల భద్రయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఇనుగుర్తి ఉద్యమకారుడు

నవతెలంగాణ-ఇనుగుర్తి



తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్‌కు గుడ్ బాయ్ చెప్పారు. తెలంగాణ, సామాజిక ఉద్యమకారుడు 36 సంవత్సరాల ఇనుగుర్తి మండల ప్రజల చిరకాల కాంక్ష నిరవేర్చుకై కృషి చేసిన వ్యక్తి చిన్నలకట్టయ్య యాదవ్ టిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా పార్టీ మారుతున్నాడంటూ వస్తున్న వార్తలను నిజం చేస్తూ చిన్నాల కటయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్, మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి మండల కేంద్రంలోని యాదవ కుటుంబాలు గౌడ సభ్యులు ముదిరాజులు తండావాసులు 250 మందిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షుడు కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు గుజ్జునూరి బాబురావు ,ఎంపిటిసి తమ్మడపల్లి రజిని కుమార్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి ,కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,బ్లాక్ ఉపాధ్యక్షులు ఇస్లాబాద్ చందు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గండు అజయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు జగన్ ,జిల్లా యూత్ నాయకుడు కొట్టం చరణ్, మండల కోశాధికారి కుంచాల రమేష్, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ నాయకులు కొట్టం రాము, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధీర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంకాళి రామ్, మండల యువజన ఉపాధ్యక్షుడు నదునూరు ప్రశాంత్, అయ్యగారి పల్లి అధ్యక్షుడు మామిడి జనార్ధన్ ,ఉపసర్పంచ్ వెంకన్న, పడాల కుమార్ ,మహిళా మండల అధ్యక్షురాలు ఓర్రె కవిత, బండారి వెంకన్న, గడ్డం సాంబయ్య పాల్గొన్నారు.

భూమి, భుక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టు లే

నవతెలంగాణ-గార్ల

భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం సామ్యవాద స్థాపన లక్ష్యంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టు లే అని న్యూడెమోక్రసి పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అన్నారు.న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ఎన్ డి కార్యాలయంలో, పోచారంలో ఎస్ కే బాబు సంస్కరణ సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారని, తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు యోధులు వీరమరణం పొంది జమిందారి, జాగిర్దారి,కోటలను కూల్చి మూడువేల గ్రామాల్లో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించారని, 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టి వెట్టి చాకిరీ రద్దు చేసిన పోరాట చరిత్ర కమ్యూనిస్టు లనిదని చెప్పారు. ప్రజా ఈ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులను మననం చేసుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు, నాయకులు వీరభద్రం, మనోహర్, బి .మంగీలాల్, ఎం. మానియా,సక్రు, సర్వయ్య, జి .మాధవరావు,బి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

అణగారిన వర్గాల అభ్యున్నతికై కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటంలో అమరులైన వీరుల ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ప్రతి కార్యకర్త కృషి చేయాలని సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు. మండల పరిధిలోని మద్య వంచ గ్రామంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి స్థానిక అమరవీరుల స్మారక ప్రాంగణం వద్ద సర్పంచ్ బాబురావు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అనేక కీలకమైన పోరాటాలు చేసిందని ఆ పోరాటంలో ఎందరో మహానుభావులు తమ ఆస్తి ప్రాణాలను పోగొట్టుకొని సమసమాజ స్థాపనకు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌని భద్రయ్య, జి.మల్లేశం,మైబెల్లి,చంద్రయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమెట్ట గ్రామపంచాయతీ బంధాల గడ్డకు చెందిన పలువురు బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. పార్టీ కార్యాలయంలో మండలంలోని మర్రిమిట్ట బొందలగడ్డ చెందిన బాణోత్ మిట్టు, బానోత్ రమేష్, బానోత్ రాము, బానోత్ రమేష్, మాలోత్ ఈర్యబోడ వీరన్న, బాణోత్ లక్ష్మ, ధారవత్ శ్రీను, గుగులోత్ పూల్ సింగ్‌తో పాటు మరి కొన్ని కుటుంబాలు తాత్కాలిక సభ్యత్వానికి రాజీనామా చేసి గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంటి స్వామి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి సునీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రయ్య, బాణోత్ వీరన్న, రమేష్, ప్రభాకర్, పూర్ణ చందర్, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గిరిజన రైతు మృతి

నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలోని కామరాం గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖరీఫ్ పంట చేతికి వచ్చే సమీపంలో పొలానికి నీరు పెట్టేందుకు పొలం వద్దకు పెనుక శంకర్ రావు బోరు మోటారు స్టార్ట్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి కుప్ప కూలిపోయాడు. అక్కడికక్కడే పూజారి మృతి చెందినట్లు తెలిపారు. శంకర్ రావు మృతితో కామారంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తనకు భార్య ఇద్దరు కూతురు ఒక కుమారుడు ఉన్నారు. మృతిని భార్య పుష్పలత ఫిర్యాదు మేరకు గంగారం ఎస్సై దిలీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మండల ప్రచార కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల ప్రచార కమిటీ అధ్యక్షుడుగా ఎలమందల శ్రీనివాస్ నియమించారు. నియామక పత్రాన్ని పార్టీ కార్యాలయంలో అందజేశారు. గూడూరు మండల మైనార్టీ అధ్యక్షులుగా ఎండి రసూల్‌ను నియమించారు. ఈ నియమకానికి సహకరించిన జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ఎండి యాకుబ్ పాషా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖలీల్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు బైరి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మండల నాయకులు లక్ష్మణ్ నాయక్, సూర గంగయ్య, సూర శ్రీనివాస్, దోమ ఉపేందర్, హుస్సేన్, అంకుసులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం నవంబర్ 02, 2023

మహేందర్‌కు ఓయూ డాక్టరేట్

83వ స్నాతకోత్సవంలో పిహెచ్.డి పట్టా

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన ఆరూరి మహేందర్ ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో ఓయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, శాంతను నారాయణ్, చైర్ ఆఫ్ అడోబ్ చేతుల మీదుగా పిహెచ్.డి పట్టా పొందారు. డాక్టర్ మహేందర్ ఆరూరి సౌర వాతావరణం నుండి రేడియో ఉద్గారాల అధ్యయనం అనే అంశంపై వ్రాసిన పరిశోధన గ్రంథానికి ఈ పట్టా వచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ కూడా పాల్గొన్నారు. మహేందర్ ఈ పట్టా పొందడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

బాబుకు బెయిల్ రావడం జగన్‌కు చెప్పపెట్టు : విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ పై విడుదల కావడంతో ఆంధ్రప్రదేశ్ సీఎం సైకో జగన్‌కు చెంప పెట్టని టిడిపి పార్టీ వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో చంద్రబాబు నాయుడుకు బెయిల్ లభించినందుకు టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో గతంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా పనిచేసిన చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి 52 రోజులుగా జైల్లో పెట్టించారని ఆగ్రహం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పాలకుర్తి, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న (ల్యాబ్), బయన బిక్షపతి, జనగామ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టిడిపి మండల నాయకులు గుగులోతు రమేష్, పసులాది ఉపేందర్, పాశం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మరక్షణకు బాలికలకు కరాటే

స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ

నవతెలంగాణ-జనగామ

కరాటే విద్య బాలికల ఆత్మరక్షణకు అవసరమని లింగాల ఘనపురం కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ అన్నారు. బాలికలకు ఆత్మరక్షణ కోసం రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరిట కరాటే శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని విద్యార్థినులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లింగాల ఘనపురం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కరాటే శిక్షణ తరగతులను ఎస్ఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఒరుగంటి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ మూడు నెలల పాటు ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ విజయలక్ష్మీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలి

ఎంపీటీసీ మహమ్మద్ మసూద్

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని ఆలింపూర్ గ్రామంలో బుధవారం గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎంపీటీసీ మసూద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని ఏపాటి అభివృద్ధి చేశాడో మనమందరం చూస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా అమలు చేశాడా..? కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పటికీ కనబడుతుందన్నారు. సాధారణ ఎన్నికలలో ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. వీరి వెంట నాయకులు జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపు హామీ ప్రజలు నమ్మొద్దు

కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయండి

ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ లింగాలఘనపురం



కాంగ్రెస్ పార్టీ మోసపు హామీలు ప్రజలు నమ్మొద్దని ప్రభుత్వం అందిస్తున్న నగదు బదిలీ పథకాన్ని నిలిపివేయాలని ఈసికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, బీజేపి నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం, నవాబ్‌పేట, వడ్డిచర్ల, వనపర్తి, కొత్తపల్లి, నేలపోగుల గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంఎల్‌సి కడియం శ్రీహరికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలిత ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి మోసపూరిత హామీలు నమ్మొద్దని కోరారు. ఓటమి భయంతోనే ప్రజలకు అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలను కాంగ్రెస్, బీజేపిలు అడ్డుపడుతున్నాయని విమర్శించారు సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని శ్రీరామరక్ష అని ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే బిజెపి కాంగ్రెస్‌లకు గ్రామాలు గుర్తుకొస్తాయని ఆరోపించారు. మీరు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామంలో ఉన్న రామాలయ దేవాలయానికి నిధులు మంజూరు చేస్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి 15 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి కడియం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, రాజు, సర్పంచ్ స్వరూపరాణిభూపాల్ రెడ్డి, దేవేంద్ర మోహన్ రెడ్డి, జయరాజేశ్వర్,కృష్ణ, గణపతి, శ్రీధర్, స్రవంతి నాగరాజు, ఎంపిటిసిలు సిద్దులు మంగమ్మ యాదగిరి, రాజిరెడ్డి, సీనియర్ నాయకులు సోమనర్సయ్య, నర్సింహులు, బాలరాజు, మహేందర్, మదార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



కడియంను కలిసిన ముదిరాజ్ యూత్ సభ్యులు

స్టేషన్‌ఘనపూర్ : మండలంలోని శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ భూర్ల శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడియంని బుధవారం శివునిపల్లి ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కడియం శ్రీహరి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు, రాష్ట్ర యువజన నాయకులు, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి, ఉపాధ్యక్షులు పిట్టల అనిల్, ప్రధాన కార్యదర్శి శాగ సురేష్, సహాయ కార్యదర్శి పిట్టల రాకేశ్, కోశాధికారి భూర్ల రాజశేఖర్, భూర్ల తిరుపతి, శ్రీను, పిట్టల రమేష్, నీల శివలింగం, దారం నాగరాజ్, శ్రీకాంత్, రాకేష్ పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి దుర్మార్గమైన చర్య : బీఆర్ఎస్





నవతెలంగాణ-జఫర్‌గఢ్

ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ ఎదుర్కోలేక భౌతిక దాడులు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న హింస రాజకీయాల పై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ హత్య రాజకీయాలు సమాజానికి మంచిది కాదు. తెలంగాణలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ భయంతో హత్య రాజకీయాలను ప్రేరేపిస్తుందన్నారు. రౌడీ రాజకీయం మానుకోకపోతే గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ దాడిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, నియోజవర్గ కోఆర్డినేటర్ ఇల్లెందుల శ్రీనివాస్, సర్పంచులు మంద మల్లయ్య, గొనె జయపాల్ రెడ్డి, తాటికాయల అశోక్, ఎంపీటీసీ శివయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి, బానోత్ రాజేష్ నాయక్, అశోక్, పొన్నాల నాగరాజు, జ్యోతి యాకయ్య, నల్లతీగల రవి, మైనార్టీ నాయకులు నజీర్, ముజీపర్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్ల రాజు, వార్డు మెంబర్లు కుక్కల సారంగం, యాకుబ్ పాషా, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లింగాలఘనపురం : కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి అమానుషమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి నైతిక దాడులను ఖచ్చితంగా ఎవరైనా వ్యతిరేకించాల్సిందేనని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కిషోర్‌కు ఇటీవల దుబ్బాక పార్టీ అభ్యర్థి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని ఖండిస్తూ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ మెమోరాండం అందజేశారు. జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఓటమి భయంతో ఇలాంటి ఘటన చేయడం దౌర్భాగ్యమైన చర్య అని ఆరోపించారు. ఒక వైపు బీజేపీ పార్టీ మతాల మధ్య చిచ్చు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందంటే, కాంగ్రెస్ పార్టీ ఏకంగా భౌతిక దాడులు చేస్తుందని, ప్రజలు గమనిస్తున్నారు. వారితో పాటుగా పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, కాటం కుమార్ స్వామి, పాక్స్ వైస్ చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, బస్వ మల్లేష్, పాక్స్ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, ఉప్పల మధు, కుకట్ల మల్లయ్య, చౌదరపల్లి శేకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, గోపాల దాసు ఉపేందర్, బండ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ గొరిగె మదార్, నర్సయ్య, మబ్బు కరుణాకర్, మల్లేష్, సిద్దులు, స్వామి, విఠల్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

అయ్యప్ప దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

శబరిమల అయ్యప్ప భక్తులు చేపట్టే దీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి అధిక శ్రావణ మాసం రావడంతో దీక్షలు చేపట్టడం కొంత ఆలస్యమైందని చెబుతున్నారు. అయ్యప్ప భక్తులు శ్రేష్ఠమైన దినంగా బుధవారాన్ని భావిస్తుంటారు. ఈ నేపథ్యంలో 40 సంవత్సరాలకు పైగా అయ్యప్ప మాలలు వేస్తున్న నర్సింహా స్వామి గురుస్వామి చేత నేడు పదుల సంఖ్యలో భక్తులు మాలలు వేసుకున్నారు. కార్యక్రమంలో గురుస్వామి ఉల్లెంగల వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్‌డిఓ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని పటేల్ గూడెం, నవాబుపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఓ మొగులప్ప బుధవారం సందర్శించి పరిశీలించారు. గన్నీ బ్యాగులను గురువారం లోపు అందిస్తామని ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు చేపట్టాలని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరివెంట డిపిఎం అనిలు, సీసీలు శ్రీకాంత్ రెడ్డి వెంకట్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నర్మెట్ట

ప్రాథమిక వ్యవసాయ సహకార ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నర్మెట కన్నబోయిన, గూడెం గండిరామవరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజుమోహల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్,కొన్నె వెంకటయ్య సీఈవో, సుంకరి జగదీష్, సీసీ యాదగిరి, ఏఈఓ భవాని, కన్నయ్య నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి లైన్స్ క్లబ్ చేయూత

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన వెంగలాస్ శ్రీనివాస్ వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం లైన్స్ క్లబ్ సభ్యులు 25వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంచలనం కోసమే
దుబ్బాక అభ్యర్థిపై దాడి

- ఎంపీపై హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్ట్
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఎన్.శ్వేత
- ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న కేసు విచారణ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్నానికి పాల్పడినట్టు దుబ్బాక అభ్యర్థి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితుడు రాజు చెప్పినట్టు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలోని సూరంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన ఘటం రాజు(40) కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడని తెలిపారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ కేసును అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని, ప్రత్యక్ష, పరోక్ష సాక్షులను విచారించి.. సాంకేతిక నైపుణ్యంతో ఆధారాలు సేకరించామన్నారు. నిందితుడు ఘటం రాజు విలేకరి అని చెప్పుకుంటూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తూ జల్సాలు చేసే వాడన్నారు. అతనిపై ఎక్కడా కేసు నమోదు కాలేదన్నారు. ఈ క్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని చంపాలనే ఉద్దేశంతోనే దుబ్బాక మార్కెట్‌లో కత్తి కొనుగోలు చేసి హత్యకు యత్నించినట్టు తెలిపారు. హత్యకు యత్నించిన ప్రదేశంలో నిందితుడిని అక్కడున్న ప్రజలు కొట్టి గాయపరిచారని తెలిపారు. రాజును అదుపులోకి తీసుకొని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించామన్నారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన అనంతరం నిందితుడు రాజును తొగుట సీఐ కమలాకర్ బుధవారం అదుపులోకి తీసుకొని విచారించగా.. సంచలనమైన సంఘటన చేయడం ద్వారా తనపై అందరి దృష్టి పడాలనే హత్యాయత్న చేశానని నేరాన్ని ఒప్పుకున్నట్టు సీపీ తెలిపారు. నిందితుడు నేరం చేయడానికి గల ఇతర కారణాలు ఉన్నాయా.. నిందితుడికి ఈ నేరం చేసేందుకు ఎవరైనా సహకరించారా.. ఎవరైనా ప్రోత్సహించారా.. అన్న కోణాల్లోనూ విచారణ కొనసాగుతుందని సీపీ శ్వేత తెలిపారు.

మాన్యావర్ బ్రాండ్ అంబాసీడర్‌గా రామ్ చరణ్



న్యూఢిల్లీ : ప్రముఖ ప్రీమియం వస్త్ర ఉత్పత్తుల బ్రాండ్ మాన్యావర్ తన నూతన బ్రాండ్ అంబాసీడర్‌గా నటుడు రామ్ చరణ్‌ను నియమించుకుంది. ఇది పెళ్లిళ్ళ, పండుగల సీజన్‌లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు దోహదం చేయనుందని ఆ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఐశ్వర్యారాయ్ బచ్చన్ ఐఎండీబీలోఅత్యధిక రేటింగ్ పొందిన చిత్రాలు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఐశ్వర్యారాయ్ బచ్చన్ 1997లో మణిరత్నం దర్శకత్వంవహించిన ఇరువర్ చిత్రంతోతన నట ప్రస్థానాన్ని ప్రారంభించింది, అక్కడఆమె మోహన్ లాల్ మరియు ప్రకాష్ రాజ్ లతోకలిసి నటించింది. కొన్నేళ్లుగాజోధా అక్బర్, గురు, ది మిస్ట్రెస్ ఆఫ్ స్పైసెస్వంటి చిత్రాల్లోఆమె నటనకుప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కూడా లభించాయి. ఇటీవలపొన్నియిన్ సెల్వన్: 2 అనే పౌరాణికచిత్రంలో విక్రమ్, కార్తీలతో కలిసినటించింది ఐశ్వర్య.

1. ఇరువర్– 8.4, 2. గురు – 7.7 , 3. రెయిన్కోట్ – 7.7, 4. పొన్నియిన్ సెల్వన్: మొదటి భాగం – 7.6 , 5. కందుకొండయన్ కందుకొండయన్– 7.6 , 6. దేవదాస్ – 7.5 , 7. జోధా అక్బర్– 7.5 , 8. గుజారిష్ – 7.4 , 9. ఖాకీ – 7.4 ,10. హమ్ దిల్ దే చుకే సనమ్ – 7.4

హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వెళ్తున్న మంత్రి కేటీఆర్ వాహనం తనిఖీ



నవతెలంగాణ – తూప్రాన్ రూరల్ / మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బుధవారం మంత్రి కేటీఆర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో చెక్‌పోస్ట్‌లో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. కేటీఆర్ తన వాహన తనిఖీకి పూర్తిగా సహకరించారని పోలీసులు తెలిపారు. తనిఖీ అనంతరం కేటీఆర్ కామారెడ్డి బయలుదేరారు.

ఫ్లిప్ కార్ట్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవం

నవతెలంగాణ : ఫ్లిప్ కార్డ్ ఆధ్వర్యంలో దీపావళి షాపోత్సవ్ అక్టోబర్ 25 నుండి నవంబర్ 12 వరకూ మొత్తం 26 స్టోర్లో ఫ్లిప్ కార్డ్ హెూల్ సేల్ యాప్ లో అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు స్తానిక ఎయిర్ బైపాస్ రోడ్ లో ఉన్న సంస్థ కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బోలో ఫైదే కి బోలి అనే ట్యాగ్ లైన్ తమ ట్యాగ్ లైను అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్లో అతిపెద్ద డీల్లను అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి, పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరీలపై ప్రత్యేక దృష్టి సారించింది. పండుగ ఉల్లాసాన్ని మరింత పెంచేందుకు, రోజువారీ ఫ్లాష్ డీల్లు ప్లాన్ చేసినట్టు వెల్లడించారు. ఇందులో బ్రాండ్లు సభ్యులకు 2 కిలోల చక్కెర, అదనంగా, కిరాణా సభ్యులు లక్కీ డ్రా ఆఫర్లో భాగంగా సరికొత్త మహీంద్రా థార్, మొబైల్ ఫోన్లు, బంగారం, వెండి నాణేలతో సహా అద్భుతమైన బహుమతులను అవకాశం ఉంటుందన్నారు. ఆన్లైన్ ఛానెల్లో పండుగ స్పెషల్ డీల్స్, ఫ్లాష్ డీల్స్, పాకెట్ ఫ్రెండ్లీ డీల్స్, బ్లాక్ బస్టర్ డీల్స్, మరిన్నింటి వంటి ఆకర్షణీయమైన ఆఫర్ల ద్వారా వివిధ ప్రయోజనాలను పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలి

భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలి

- ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ – ముషీరాబాద్

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలని, పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలని, భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలవాలని సీఐటియూ జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, టీఎన్‌టీయూసీ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘాలు తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనాకు మద్దతుగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా భూభాగం మీద, ప్రజల మీద ఇజ్రాయిల్ తీవ్రమైన దాడులు చేస్తున్నదన్నారు.

ఎక్కడ చూసినా శవాల గుట్టలు, పసిపిల్లల ఆర్తనాదాలతో గాజా ప్రాంతమంతా రోదనగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 75 ఏండ్లుగా పాలస్తీనా భూభాగాన్ని అక్రమించుకుంటూ ఈ యుద్ధం ద్వారా ప్రపంచ పటం నుంచి పాలస్తీనా ఉనికి లేకుండా చేయాలని, పాలస్తీనా ప్రజలందరిని శరణార్థులుగా మార్చేసి అ భూబాగాన్ని అక్రమించాలని, ఒక సామ్రాజ్యవాద అధిపత్య కుట్రతో యుద్ధం కొనసాగుతున్నదన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ మాట్లాడుతూ.. అమెరికా ఒక్కటే ఇజ్రాయిల్‌కు అండగా నిలబడిందన్నారు. దేశంలోని బీజేపీ ప్రభుత్వం గత సంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఇది మన దేశానికి ప్రమాదకరమని, ప్రపంచ శాంతికి నష్టం కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయిల్‌లోని గాజా ప్రాంతాన్ని వదిలిపెట్టాలని, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అంగీకరించాలని కోరారు.

కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, టీఎన్‌టీ యూసీ అధ్యక్షులు యంకె బోస్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, సీఐటీయూ నాయకులు వంగూరి రాములు, బి మధు, కూరపాటి రమేష్, శ్రీకాంత్, ఈశ్వర్ రావు, వెంకటేష్, కుమార్, మహేందర్, మూడ్ శోభన్ (తెలంగాణ రైతు సంఘం), అరుణజ్యోతి, అశాలత, విమల(ఐద్వా), యం ధర్మానాయక్ (గిరిజన సంఘం) కోట రమేష్, జావెద్ (డివైఎఫ్ఐ), టి. నాగరాజు, అశోక్ రెడ్డి, లెనిన్ (ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు చెక్‌పెట్టేలా..!

- సీ–విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన ఈసీ
- ఈ యాప్‌తో ఫోటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు
- వెంటనే పరిశీలించనున్న ఈసీ.. గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు
- గూగుల్ ప్లే స్టోర్ నుంచి సీ–విజిల్ యాప్ డౌన్‌లోడ్..

నవతెలంగాణ–సిటీబ్యూరో



త్వరలో జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు మద్యం, డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకు ఎలక్షన్ కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం సీ–విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఈ యాప్‌ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ–విజిల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఫోటోలు, ఆడియో, వీడియోల ఆధారంగా నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. మీ పేరు, జిల్లా, పిన్‌కోడ్ వంటి వివరాలు ఎంటర్ చేయమంటుంది. అనంతరం ఫొటో, ఆడియో, వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లొకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రొసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది. సీ–విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు.

వంద నిమిషాల్లోనే..

ఎక్కడైతే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా మద్యం, డబ్బు, ఇతర సామాగ్రి పంపిణీ చేస్తూ.. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తారో దానికి సంబంధించిన ఫొటో, ఆడియో, వీడియో గానీ తీసి.. దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందులో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎలక్షన్ కమిషన్ వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు ఉపక్రమిస్తుంది. సీ–విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది. అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు. కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే జీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుచేయాలి. ఇది సురక్షితమైనదని, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదని అధికారులు చెబుతున్నారు. ఇంగ్లీష్‌లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చు. గ్రేటర్‌లోని ప్రజలు సీ–విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ యాప్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సీ విజిల్ యాప్‌ను ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకునేలా, ప్రలోభాలపై ఫిర్యాదుచేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు.

వికలాంగుల కోసం.. సాక్ష్యం యాప్

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వికలాంగుల కోసం సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేశారు. ఈ యాప్ ద్వారా వివిధ రకాలైన సేవలు పొందుటకు అవకాశం కల్పించారు. ఈ యాప్ ద్వారా వికలాంగులకు కొత్త ఓటర్ నమోదు, ఓటర్ బదిలీ, తప్పుల సవరణ, తీసివేత, ఆధార్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. అలాగే వీల్ చైర్ కోసం అభ్యర్థన పెట్టుకోవచ్చు. వికలాంగులను ఓటర్ కేంద్రం వరకు తీసుకెళ్లి.. తిరిగి పంపుటకు అభ్యర్థనతో పాటు సహాయకులకు అభ్యర్థన చేసుకునే వీలుంది. ఎలక్ట్రోల్ రోల్ నందు పేరుని గుర్తించడం, పోలింగ్ కేంద్రం ఎక్కడ అనేది తెలుసుకోవడం మొదలైన సేవలు ఈ యాప్ ద్వారా అందిస్తారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటితో పాటు మరో నాలుగు యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.

చంద్రబాబుకు ఘనస్వాగతం

టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

- మాజీ సీఎంను పరీక్షించిన ఏఐజీ డాక్టర్ల బృందం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్



టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబుకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన బాబు, బుధవారం తెల్లవారుఝామున ఉండవల్లి నివాసానికి వెళ్లారు. అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయం చేరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయానికి భారీగా ఆపార్టీ శ్రేణులు, అభిమానాలు, ఐటీ ఉద్యోగులు జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు నివాసం వరకు ర్యాలీగా వెళ్లారు. కోర్టు షరుతుల నేపథ్యంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడకుండానే కారులో నుంచి ప్రజలకు నమస్కరించి ముందుకుసాగారు. వందలాది అభిమానులు, కార్లు, బైక్‌లపై చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరిస్తూ బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వచ్చారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఐజీ డాక్టర్ల బృందం చంద్రబాబు నివాసానికి వెళ్లి అతనిని కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం పది గంటలకు చంద్రబాబు ఏఐజీ ఆస్పత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్యపరీక్షలు చేయనున్నారు. 52 రోజులపాటు రాజమండ్రి జైలులో ఉన్న ఆయన మంగళవారం విడుదలైన సంగతి తెలిసిందే. అలాగే ఏఐజీ ఆస్పత్రిలో పరీక్షలు, ఇతరాలు అయిన తర్వాత సాయంత్రం ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం మరుసటి రోజు శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి చంద్రబాబుకు వైద్యపరీక్షలు చేసే అవకాశముంది. రెండోరోజు కూడా బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచుకున్నారు. ఫ్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని బాబుకు జేజేలు పలికారు. ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర నాయకులు ఇందులో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం

కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారు : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డ రైతాంగం సీఎం కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరును ఎండబెట్టిందని, అప్పులున్న రైతుల ఇంటి తలుపులు పీక్కొని వచ్చిందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రూ.72,815 కోట్ల రైతులకు జమ చేసిన ప్రపంచంలోనే ఏకైక ప్రభుత్వమని తెలిపారు. రైతు బీమా ద్వారా 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ.5,566 కోట్ల బీమా పరిహారం అందేలా చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా తెలంగాణ తరహా పథకాలు లేవని తెలిపారు. ధాన్యం సేకరణలో, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో, రుణమాఫీ, నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టడంలో దేశానికే ఆదర్శంగా నిలిచామని చెప్పారు.

బీసీలకు 20 టికెట్లు మాత్రమే ఇచ్చి న్యాయమెలా చేస్తారు?

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ 20 మంది బీసీలకు టిక్కెట్లిస్తే 40 మంది రెడ్లకు ఇచ్చిందనీ, అలాంటి పార్టీతో బీసీలకు న్యాయమెలా దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వి.హనుమంతరావు సొంత నియోజకవర్గంలో ముగ్గురు బీసీలు టికెట్లడిగితే ఇవ్వకుండా ఖైరతాబాద్ నుంచి రోహిన్ రెడ్డిని తెచ్చి నిలబెట్టారని విమర్శించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, ఎర్ర శేఖర్, ఆదిలాబాద్ సుజాత, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ లాంటి అనేక మంది బీసీ నేతలకు టికెట్స్ ఎగ్గొట్టి రెడ్డిలకు అమ్ముకున్నారని ఆరోపించారు. సర్వేలు చేస్తున్నామనీ, ఆ సర్వేల్లో గెలిచిన వారికే టికెట్లు ఇస్తామనీ, పారాచూట్లకు టికెట్లు లేవని స్పష్టం చేసి, 40 టికెట్లను అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో నియంత పాలన నడుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్‌తో బీసీలకు న్యాయం జరగడమనేది ఒక కల అని ఎద్దేవా చేశారు.

కార్ కేర్ స్టూడియో ఆవిష్కరణ

నవతెలంగాణ–హైదరాబాద్: వినియోగదారులకు చేరువలో టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా వెంకటేశ్వర వేక్స్ మైకార్తో జత కట్టినట్లు వాకా కార్ కేర్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పురవంగర సాజన్ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. టర్టిల్ వేక్స్ ఇంక్ అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్ కేర్ సంస్థ శ్రీవెంకటేశ్వరావుతో వాక్స్ మైకార్ భాగస్వామ్యం అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళంలో మరో కో బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోను వీరనషెడ్, పెద్దపాడురోడ్ 26 లో అల్ట్రా ఆధునిక ట్యూట్లీ వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీ తో అందుబాటులో ఉందన్నారు. నిపుణులు అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూట్లీ వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. కార్ టిటైలింగ్ సర్వీస్లు, ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణిని అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రీమియం నాణ్యత గల కారు డిటైలింగ్ సర్వీస్ను అందించాలని లక్ష్యంగా పెట్టుకన్నట్లు తెలిపారు. దేశంలో టైర్ టూ టైర్ త్రీ పట్టణాలలో కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్

నవతెలంగాణ–హైదరాబాద్ : ఢిల్లీలో విజయవంతంగా నిర్వహించిన తర్వాత, జపాన్ ఫౌండేషన్ ప్రముఖ సంస్థలు, ప్రభావశీలుల సమ క్షంలో వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇండియా ఆరవ ఎడిషను హైదరాబాద్, చెన్నైలకు తీసుకువస్తుంది. నాలుగు నెలల పాటు జరిగే ఈ టూరింగ్ ఫెస్టివల్ అక్టోబర్ 2023, జనవరి 2024 మధ్య 7 భారతీయ నగరాల్లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో జపాన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ డైరెక్టర్ జనరల్ కోజీ సాటో మాట్లాడుతూ, 2017లో ప్రారంభమైన జేఎఫ్ఎఫ్ ఇప్పుడు దాని ఆరవ ఎడిషన్లో ప్రవేశించటంతో పాటుగా భారతదేశ ప్రజల కోసం వార్షిక ఈవెంట్గా మారినందుకు సతాము సంతోషిస్తున్నామ న్నారు. పివిఆర్ ఐనాక్స్ లిమిటెడ్ కో–సీఈఓ గౌతమ్ దత్తా మాట్లాడుతూ... ఇప్పుడు పివిఆర్ ఐనాక్స్ విలీన సంస్థగా, భారతదేశంలో అతిపెద్ద ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ గా, వార్షిక జపనీస్ ఫిల్మ్ ఫెస్టివల్ 6వ ఎడిషన్ ను నిర్వహించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. జపాన్ ఫౌండేషన్, పివిఆర్ 2017 నుండి సుదీర్ఘ అనుబంధాన్ని పంచుకున్నాయన్నారు. అప్పటి నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదన్నారు. తాము జపాన్ ఫౌండేషన్ నుండి చలన చిత్రోత్సవాల ఈ కొత్త ట్రెండ్ నుండి ప్రేరణ పొందామన్నారు.

కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాం

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

గతంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ గుర్తు చేశారు. ఆ సమయంలో లక్షల మంది మైనార్టీ విద్యార్థులు చదువుకున్నారని చెప్పారు. తెలంగాణలో 936 మంది, ఏపీలో 400 మంది విద్యార్థులకు ఎంబీబీఎస్ చదువుతున్నారని చెప్పారు. దేశంలో 400 మంది మైనార్టీ డాక్టర్స్ వస్తే ఉమ్మడి ఏపీ నుంచి 1500 మంది డాక్టర్స్ చదివారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ అధికార ప్రతినిధి షమా అహ్మద్, పార్టీ నేతలు జఫ్ఫార్ జవీద్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, నిజాముద్దీన్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు హామీ ఏమైందని బీఆర్ఎస్ సర్కారును ప్రశ్నించారు. 'ఇస్లామిక కల్చరల్ సెంటర్స్, మైనార్టీలకు ఇండ్లు' ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు 55 ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు చేస్తే, ఇప్పుడు ఆరు మాత్రమే ఉన్నాయన్నారు. త్వరలో మైనార్టీ,బీసీ డిక్లరేషన్స్ రాహుల్, ప్రియాంక గాంధీ విడుదల చేస్తారని తెలిపారు. రూ. 5000 కోట్లతో మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. తాను ఎక్కడ పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

విక్స్‌ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ విడుదల

నవతెలంగాణ–హైదరాబాద్ : భారతదేశానికి ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్, భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ–ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి హ్యాష్ విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈసందర్భంగా పీ అండ్ జీ ఇండియా పర్సనల్ హెల్త్ కేర్ కేటగిరీ లీడర్ సాహిల్ సేథి మాట్లాడుతూ... యువరాజ్ సింగ్ సహకారంతో తమ విక్స్ ఖోల్ ఇండియా బోల్ గీతం, ఖిచ్ ఖిచ్ రహిత స్వరంతో బిగ్గరగా, ఉల్లాసంగా ఉండేందుకు లక్షలాది మందిని ప్రేరేపించడం, ఈ క్రికెట్ సీజన్ లో తమ జట్టుకు మద్దతునివ్వడం వంటి జోష్ అందించే లక్ష్యాన్ని పెట్టుకుందన్నారు. దేశంలో 6.3 కోట్ల మంది వినికిడి లోపం ఉన్న క్రికెట్ అభిమానుల కోసం ఇండియా సైనింగ్ హ్యాండ్స్తో కలిసి భారతీయ సంకేత భాషలో రూపొందించిన ఈ గీతం ప్రత్యేక వెర్షన్ ను విడుదల చేస్తున్నందుకు స తాము సంతోషిస్తున్నామన్నారు. సైనింగ్ హ్యాండ్స్ ఇండియా వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ అలోక్ కేజ్రీవాల్ మాట్లాడుతూ... వినికిడి లోపం ఉన్న సముదాయానికి చెందిన వ్యక్తులు ఇతరులలాగే అసాధారణమైన ప్రతిభను కలిగి ఉన్నారని గుర్తించడం చాలా కీలకమన్నారు. అయినప్పటికీ, శారీరక పరిమితుల కారణంగా, వారు తరచుగా తమను, తమ స్వరాలను సమాజంలోని ప్రత్యేక సందర్భాలలో వెల్లడించకుండా, దాచి పెట్టుకుంటారన్నారు. విక్స్ అనేది మనలో చాలా మందికి ఇంటి బ్రాండ్, ఈ క్రికెట్ సీజన్లో వినికిడి లోపం ఉన్నవారు కూడా ఉత్సాహంగా పాల్గొనేందుకు వీలుగా భారతీయ సంకేత భాషలో ఈసరదా గీతాన్ని రూపొందించేందుకు విక్స్ కాఫ్ డ్రాప్స్ను సంప్రదించినందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు.

24 గంటల రిపేర్ టర్న్ ఎరౌండ్ టైమ్ ప్రకటించిన ఒప్పో ఇండియా

నవతెలంగాణ–హైదరాబాద్ : ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్, డ్రాప్ సేవతో 25,000 పిన్ కోడ్లను కవర్ చేస్తూ, భారతదేశం వ్యాప్తంగా తన పరిధిని విస్తరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సాఫ్ట్వేర్ సమస్యలు, స్కీన్, బ్యాటరీ రీప్లేస్మెంట్, స్పీకర్ డ్యామేజ్, టచ్స్కీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్ఫోన్ రిపేర్లలో 80శాతం శీఘ్ర 24 గంటల టర్న్ ఎరౌండ్ టైమ్ కు హామీ ఇచ్చేందుకు ఫైన్–ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉంది. ఈసందర్భంగా ఒప్పో ఇండియా సీఎంఓ దమ్యంత్ సింగ్ ఖనోరియా మాట్లాడుతూ... తాము చేసే ప్రతి పనిలో వినియోగదారులు ప్రధానంగా ఉంటారన్నారు. తమ స్మార్ట్ఫోన్ రిపేర్ పిక్–అప్, డ్రాప్ సేవను 25,000 పిన్ కోడ్లకు విస్తరించడం, దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉండే వినియోగదారులకు సేవలను అందించడంలో ఒప్పో అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. తాము తమ వినియోగదారులు ఎక్కడ ఉన్నా వారి సౌలభ్యం, సంతృప్తిని పునర్నిర్వచిస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి ఒప్పో అనుభవాన్ని సులభంగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు.

అభ్యాసనా సామర్థ్యాలు పెంచేలా గుణాత్మక విద్యను బోధించాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి

నవతెలంగాణ–ఆర్మూర్



అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించేలా గుణాత్మక విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. తన తల్లిదండ్రులు చిట్ల ప్రమీల – జీవన్ రాజ్ పేరిట నెలకొల్పిన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్వీయ పర్యవేక్షణలో బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని పెర్కిట్‌లో విద్యా స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. మండలం పరిధిలోని 21 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు, ఆంగ్ల మాధ్యమంలో గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు బోధించే 140 మంది ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాల పెంపుపై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్.సి.ఈ.ఆర్.టీ) నిపుణులతో ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. తాము బోధించే సబ్జెక్టులను ఇంగ్లీషు భాషలో విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో, వారి సామర్థ్యాలను పెంపొందించేలా ఎలా బోధించాలి అనే అంశాలపై హైదరాబాద్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్లు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ, మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నప్పటికీ విద్యార్థుల్లో ప్రస్తుత పోటీ ప్రపంచ స్థాయికి తగినట్టుగా ప్రతిభ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గుణాత్మక విద్యా బోధనా, అభ్యాసనా సామర్థ్యాల పెంపుతో పరిస్థితిలో మార్పు వస్తుందని, కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన అనేక సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గుణాత్మక విద్య పాఠశాల స్థాయిలో సాధించాలంటే ఆయా విషయాల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలు ఖచ్చితంగా తరగతి గది ద్వారా మాత్రమే సాధించవలసి ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో 90 శాతానికి పైగా మార్కులు సాధిస్తున్న అనేక మంది విద్యార్థులు పై చదువులకు సంబంధించిన ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో మాత్రం ప్రవేశ అర్హత పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఏటా సుమారు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తుండగా, వారిలో అతికష్టంగా లక్ష మందికి మాత్రమే కొలువులు లభిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పేద, దిగువ, మధ్య తరగతికి చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యా బోధన జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బట్టీ పట్టే విధానం దూరమై, ప్రాథమిక స్థాయి నుండే అభ్యాసన ఫలితాలు, సామర్థ్యాల పెంపు దిశగా కృషి జరగాలన్నారు. ఎస్.సి.ఈ.ఆర్.టీ ఈ దిశగా ప్రయత్నాలు చేస్తుండటం ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. తాను చదువుకున్న ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల గురించి, ఇక్కడి విద్యార్థుల బాగోగుల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పడే తపన అనన్య సామాన్యమైనది కొనియాడారు. తీరిక లేని కీలకమైన విధుల్లో కొనసాగుతున్నప్పటికీ విద్యా స్ఫూర్తి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డీఈఓ దుర్గాప్రసాద్, డీఐఈఓ రఘురాజ్, డీపీఓ జయసుధ, ఎస్‌సీఈఆర్‌టీ రిసోర్స్ పర్సన్లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రాజేందర్ కుమార్, ట్రస్ట్ కార్యదర్శి ఎస్.నర్సింలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.